04.04_Thur-Tharanam 1-8.qxd 4/3/2024 8:25 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం ఏప్రిల్ 04 2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం
- బహళ పక్షంతిథి:దశమి మ12.02
వరకువారం:గురువారం(బృహస్పతివాసరే) నక్షత్రం:
శ్రవణం సా4.30 వరకుయోగం:సిద్ధం ఉ9.49 వరకు
కరణం:భద్ర మ12.02 వరకుతదుపరి బవ రా10.59
వరకువర్జ్యం:రా8.16 - 9.46దుర్ముహూర్తము:ఉ10.01 -
10.50మరల మ2.54 - 3.43అమృతకాలం:ఉ6.36 -
8.08మరల తె5.17నుండి
రాహుకాలం:మ1.30 - 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 184 వైఎస్ఆర్/కడప గురువారం 04 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 184 YSR/KADAPA Thursday, 04 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## వయనాడ్ నుంచి నామినేషన్ వేసిన రాహుల్ గాంధీ

తిరువనంతపురం: ఏప్రిల్ 03 (తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి బుధవారం నామినేషన్ వేశారు. వయనాడ్ నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్..వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి ఇక్కడి నుంచి బరిలో నిలిచారు. ఈ క్రమంలోనే నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాహుల్ వెంట తన సోదరి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఇతర పార్టీ సీనియర్ నేతలు కూడా ఉన్నారు. కాగా బుధవారం ఉదయం వయనాడ్ చేరుకున్న రాహుల్.. కాల్‌పేట నుంచి సివిల్ స్టేషన్ వరకు రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత మాట్లాడుతూ.. తాను ఎల్లప్పుడూ వయనాడ్ ప్రజలతో ఉంటానని చెప్పారు. ఇక్కడి ప్రతివ్యక్తి తనపై ప్రేమ, అభిమానాన్ని అందించారని, సొంత వ్యక్తిలా చూసుకున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుంచి లోకసభకు ప్రాతినిధ్యం వహిస్తుండటం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఇక 2019 ఎన్నికల్లో వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ ఏడు లక్షల ఓట్లతో గెలుపొందారు. సమీప అభ్యర్థి సీపీఐ అభ్యర్థి సునీర్‌పై 4.31 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇదే వయనాడ్ నుంచి బీజేపీ తరపు రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్, సీపీఐ నేత అనీ రాజా పోటీలో నిలిచారు. రెండో ఫేజ్‌లో భాగంగా ఏప్రిల్ 26న



కేరళలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడికానున్నాయి

## రెండో విడత 'ప్రజాగళం' .. చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఖరారు



అమరావతి: ఏప్రిల్ 03 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం పర్యటనలకు రెండో విడత షెడ్యూల్ ఖరారైంది. బుధవారం నుంచి ఐదు రోజుల పాటు ఆయన పలు జిల్లాల్లో పర్యటించనున్నారు.ఏప్రిల్ 3న కొత్తపేట, రామచంద్రాపురం, 4న కొవ్వూరు, గోపాలపురంలో రోడ్‌షోలో పాల్గొంటారు. 5న నరసాపురం, పాలకొల్లు, 6న పెదకూరపాడు, సత్తెనపల్లి, 7న పామర్రు, పెనమలూరులో ప్రజాగళం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు సాయంత్రం 4గంటలకు తొలి సమావేశం, 6గంటలకు రెండో సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. తొలివిడతలో 15 నియోజకవర్గాల్లో ప్రజాగళం రోడ్ షోల్లో చంద్రబాబు పాల్గొన్నారు.

## ప్రజల మూడ్ మారిపోయింది.

### . శరద్ పవార్ వ్యాఖ్యలు

నాగ్‌పూర్: ఏప్రిల్ 03 (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర మాజీమంత్రి, ఎన్సీపీ వ్యవస్థాపకులు శరద్‌పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రజల మూడ్ మారిపోయిందని.. ఇప్పుడు అది ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకంగా ఉందన్నారు. మంగళవారం నాగ్‌పూర్‌లో విలేకర్లతో మాట్లాడిన ఆయన.. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విపక్ష కూటమి 'ఇండియా' తరపున ప్రధాని అభ్యర్థి ఎవరనేది ఇంకా ఆలోచించలేదన్నారు. తమ కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య లోక్‌సభ సీట్ల పంపకం చివరకు ఎలా ఉంటుందన్న అంశంపై ప్రశ్నించగా.. తానేమీ జ్యోతిషుడిని కాదంటూ బదులిచ్చారు.దిల్లీ మద్యం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయిన ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుచేయడం మంచి విషయమేనన్నారు. ఆయనకు అన్యాయం జరిగిందన్న పవార్.. ఇప్పుడు అసలు పిక్చర్ బయటకు వస్తుందని తెలిపారు. ప్రకాశ్ అంబేడ్కర్ సారథ్యంలోని వంచిత్ బహుజన్ అఘాడీ పార్టీ మహారాష్ట్రలోని కొన్ని స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించడంపైనా స్పందిస్తూ.. 'మహావికాస్ అఘాడీ' ఆయన్ను కావాలనుకుంటోందని చెప్పారు. ఎన్సీపీలో చీలిక వర్గం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. భాజపాను ఓడించగలిగే సామర్థ్యమున్న అభ్యర్థులకే ప్రజలు ఓట్లు వేస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీపై తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టకపోవడానికి ఆయనతో ఉన్న స్నేహ సంబంధాలే కారణమా?



అని ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని పవార్ బదులిచ్చారు. బారామతి సీటు నుంచి తన కుమార్తె సుప్రియా సూలే, అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ పోటీ పడుతున్న వేళ సుప్రియా గెలుస్తారా? అన్న ప్రశ్నకు 'ఇంకా ఓటింగ్ జరగలేదు కదా' అని సమాధానమిచ్చారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఏకపక్షంగా స్థలాల పేర్లను మార్చడంపై స్పందిస్తూ.. భారత ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలను సీరియస్‌గా తీసుకోవడం లేదని పవార్ విమర్శించారు.

## ఒక శకం ముగిసింది.. మన్మోహన్‌పై ఖర్గే ప్రశంసలు



ఢిల్లీ: ఏప్రిల్ 03 (తరణం బ్యూరో)మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నేడు రాజ్యసభ సభ్యుడిగా రిటైర్ కానున్నారు. రాజ్యసభలో తన 33 ఏళ్ల పార్లమెంటరీ ఇన్నింగ్స్‌ను మన్మోహన్ సింగ్ ముగించారు.ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్‌పై అన్ని పార్టీలు ప్రశంసలు కురిపించాయి. ఇక, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. మన్మోహన్ సింగ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన సేవలను కొనియాడుతూ ఖర్గే లేఖ రాశారు. ఈ లేఖలో ఒక శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. భారత రాజకీయాలకు, దేశానికి మన్మోహన్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ ఎల్లప్పుడూ మధ్యతరగతి, ఆకాంక్ష యువతకు హీరో, పారిశ్రామికవేత్తలకు నాయకుడు మార్గదర్శకుడు అని కొనియాడారు. మన్మోహన్ ఆర్థిక విధానాల వల్ల పేదరికం నుండి బయటపడగలిగిన పేదలందరికీ శ్రేయోభిలాషి అని చెప్పుకొచ్చారు. ఉపాధి హామీ పథకంతో మన్మోహన్ సింగ్ గ్రామీణులకు కష్ట సమయాల్లో ఆదాయం, తలెత్తుకు బతికే అవకాశం కల్పించారని అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి మన్మోహన్ సింగ్ వేసిన ఆర్థిక పునాదుల ఫలాలు నేటి సమాజానికి అందుతున్నాయని తెలిపారు. కానీ, నేటి రాజకీయ నాయకులు ఆయన పాత్రను గుర్తించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా క్షమించగలిగే పెద్ద మనసు ఆయన సొంతమని ప్రశంసించారు. మన్మోహన్ రాజకీయ ప్రస్థానం..ఆర్థిక రంగంలో ఎన్నో సాహసోపేతమైన సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ 1991 అక్టోబర్‌లో తొలిసారి రాజ్యసభ సభ్యుడయ్యారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన సింగ్ 2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా ఉన్నారు. 1991 అక్టోబర్ 1 నుంచి 2019 జూన్ 14 వరకూ అస్సాం నుంచి ఐదు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆ తరువాత 2019 ఆగస్టు 20న రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైయ్యారు. ఏప్రిల్ 3న బుధవారం 91 ఏళ్ల మన్మోహన్ సింగ్ పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో ఆ స్థానంలో తొలిసారి రాజస్థాన్ నుంచి సోనియాగాంధీ రాజ్యసభలో అడుగుపెట్టబోతున్నారు.

## తిహాడ్ జైల్లో కేజ్రీవాల్‌కు ముప్పు..

### హైఅలర్ట్‌లో గార్డ్స్

ఇంటర్నెట్‌డెస్క్: ఏప్రిల్ 03 (తరణం బ్యూరో)దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు తిహాడ్ జైల్లో ముప్పు పొంచి ఉన్నట్లు అధికారులకు సమాచారం అందడంతో అప్రమత్తమయ్యారు.అదే కారాగారంలో ఉన్న కొన్ని గ్యాంగులు పాపులర్ అయ్యేందుకు ఆయనపై దాడి చేసే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రస్తుతం తిహాడ్‌లోని జైల్ నంబర్-2లో కేజ్రీవాల్ ఉన్నారు. గతంలో ఇక్కడ హత్యలు జరిగాయి. 2021లో శ్రీకాంత్ రామస్వామి అనే నిందితుడిని ఇక్కడ గ్యాంగ్ వార్‌లో చంపేశారు. దిల్లీలోని వసంత్ విహార్ వద్ద 2015లో జరిగిన ఓ హత్య కేసులో అతడిని అరెస్టు చేశారు. సహ ఖైదీలు అతడిని బ్యాట్లతో తీవ్రంగా కొట్టినట్లు జైలు అధికారులు కోర్టుకు నివేదించారు. అప్పట్లో ఆ కేసుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేశారు. ఇటీవల కూడా జైల్లో జరిపిన తనిఖీల్లో 33 మొబైల్ ఫోన్లు బయటపడ్డాయి.ఇప్పటికే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ నుంచి కేజ్రీవాల్‌కు బెదిరింపులు వచ్చాయి. తిహాడ్ జైల్లోని ఖలిస్థానీలు దాడి చేస్తారని వాటిల్లో హెచ్చరించాడు. ఈ మేరకు ఇటీవల వీడియోను విడుదల చేసిన విషయం తెలిసిందే.బరువు తగ్గిన దిల్లీ సీఎంమార్చి 21న జైలుకు వచ్చినప్పటి నుంచి కేజ్రీవాల్ దాదాపు 4.5 కిలోల బరువు తగ్గారని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ లెవల్స్ 50 కంటే దిగువకు చేరాయి. దీంతో చికిత్స చేసి వాటిని సాధారణ స్థాయికి



తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారని జైలు వైద్యులు వెల్లడించారు. ఆయనకు భోజనం ఇంటి నుంచే వెళుతోంది. ఏదైనా అత్యవసరమైతే తక్షణమే స్పందించేందుకు కేజ్రీవాల్ గదికి అత్యంత సమీపంలోనే క్విక్‌రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశారు.కేజ్రీవాల్ మంగళవారం తిహాడ్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా తన భార్య సునీతతో మాట్లాడారు. మధ్యాహ్నం మూడు గంటలకు తన న్యాయవాదితో కొన్ని నిమిషాలపాటు భేటీ అయ్యారు. కొన్ని పత్రాలపై సంతకాలు చేశారు.

## వాలంటీర్లు లేని రాష్ట్రాల్లోనూ పింఛన్లు పంపిణీ చేస్తున్నారు కదా:

### హైకోర్టు

అమరావతి: ఏప్రిల్ 03 (తరణం బ్యూరో)పింఛన్ల పంపిణీ ప్రక్రియ నుంచి వాలంటీర్లను నిలువరిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది.కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకునేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ గుంటూరు జిల్లా కుంచనపల్లి గ్రామానికి చెందిన వి.వరలక్ష్మి, మరో ఇద్దరు పింఛను దారులు ఈ పిల్ దాఖలు చేశారు.వాలంటీర్లు ఇంటికొచ్చి పింఛను అందించేవారని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. పింఛన్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో అందజేసేలా చర్యలు చేపట్టాలని సీఎస్ నిన్న కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్టు కోర్టు దృష్టికి తెచ్చారు. వాలంటీర్ల వ్యవస్థలేని ఇతర రాష్ట్రాల్లో కూడా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు కదా అని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. సజావుగా పింఛన్ల పంపిణీకి ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్టు న్యాయస్థానం తెలిపింది.



04.04_Thur-Tharanam 1-8.qxd 4/3/2024 8:25 PM Page 2



# ఉగాది రోజునే యుగం ప్రారంభమైంది :

**బి వి రమణ**



(అనకాపల్లి.ఏప్రియల్03, తరణం ప్రతినిధి)సంవత్సరం అంతా అందరి జీవితాలలో వసంతాలు కురిపించి ఆయురారోగ్యాలు కలుగజేయాలని కోరుకునే రోజు ఉగాది,ఈ యుగం ప్రారంభమైంది ఉగాది రోజునే అని"సమరసతా సేవా ఫౌండేషన్"యలమంచిలి ఖండ సంయోజకులు బి వి రమణ అన్నారు,బుధవారం రాంబిల్లి మండల సమావేశం కొండవారి పాలెం దుర్గమ్మ ఆలయంలో జరిగింది.ఉగాది రోజునే ముఖ్యంగా రైతులు పొలం పనులు ప్రారంభిస్తారని,ఆ రోజు నుండి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది అని వాతావరణం లో మార్పులు జరిగి చెట్లు చిగురించటం జరుగుతుందన్నారు.ఉగాది రోజున గ్రామాన్ని శుభ్రం చేసుకుని ప్రతీ దేవాలయం ముందు,ప్రతీ ఇంటి ముందు ముగ్గులు మామిడి తోరణాలు తో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పండగ జరుపుకోవాలన్నారు.అనంతరం. వసంత నవరాత్రులు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మండల సంయోజకులు సూరాడ నూకరాజు,చింతకాయల గగన్ కుమార్,గండిబోయిన ప్రేమ్ కుమార్,చేపల పోతురాజు ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు వాయిస్ మెసేజ్ లపై సీఈఓకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు

## మూడు అంశాలను లేఖలో ప్రస్తావించిన వైసీపీ

కడప ఏప్రిల్ 3(పి. వి. ఎస్. వి. ప్రసా దరావురిటైర్డ్ జర్నలిస్ట్ )వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని భగ్నం చేయడమే కాకుండా వాయిస్ మెసేజ్ ల ద్వారా రాష్ట్ర ప్రజలకు అవాస్తవాలు ప్రచారం చేస్తున్న చంద్రబాబు, తెలుగుదేశం పార్టీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు సచివాలయంలోని ఆయన కార్యాలయం నందు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అనుమతులు లేకుండా లక్షలాది మంది ప్రజలకు వాయిస్ మెసేజ్ లు పంపడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తక్షణమే టీడీపీ చేస్తున్న తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు చేసిన కుట్రల వల్ల రాష్ట్రంలో 66 లక్షల మంది అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. పైగా ఏ ముఖం పెట్టుకుని బల్క్ మెసేజ్ లు పంపుతున్నారని మండిపడ్డారు. మార్చి 31వ తేదీతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని.. ఏప్రిల్ ఒకటో తేదీన ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరగవని గుర్తుచేశారు. రెండో తేదీన నగదును డ్రా చేసి.. మూడో తేదీన అవ్వాతాతలకు బట్వాడా చేయడం జరుగుతుందని చెప్పారు. గతేడాది కూడా ఏప్రిల్ 3 న పింఛన్లు అందించామని.. సంబంధిత మంత్రి బూడి ముత్యాలనాయుడు కూడా ఏప్రిల్ 3న పింఛన్లు పంపిణీ చేస్తామని గతేడాది ప్రకటించినట్లు తెలిపారు. కానీ తెలుగుదేశం మాత్రం కేవలం గోబెల్స్ ప్రచారానికే పరిమితమైందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి బస్సు యాత్రకు వస్తున్న జనాదరణను చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని మల్లాది విష్ణు అన్నారు. కనుకనే 'ఐ టీడీపీ' వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రిపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ ను కించపరుస్తూ చేస్తున్న తప్పుడు పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ను కోరినట్లు మల్లాది విష్ణు తెలిపారు. అధికారంలో ఉండగా ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం బాబుకు లేదని.. కనుకనే ముఖ్యమంత్రిపై బురద చల్లుతున్నారని నిప్పులు చెరిగారు. 2018 డిసెంబర్ వరకు కూడా కేవలం వెయ్యి రూపాయలు పింఛన్ మాత్రమే ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వస్తే రూ. 4 వేలు ఇస్తాననడం హాస్యాస్పదమని మల్లాది విష్ణు అన్నారు. పైగా ఈ మూడు నెలలు కూడా పెంచిన పింఛన్ ను పంపిణీ చేస్తామంటూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సంక్షేమ కార్యక్రమాలపై గంటకో మాట మాట్లాడటం తెలుగుదేశం నేతలకు షరామామూలేనని మల్లాది విష్ణు అన్నారు. నిన్నమొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక అయిపోతోందని విమర్శలు చేసిన వారంతా.. సంక్షేమ పథకాలు కొనసాగిస్తామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మరోవైపు ఎన్నికలలో కులాలు, మతాల ప్రస్తావన ఉండకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ.. సెంట్రల్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ పై పనిగట్టుకుని కులాల పేరుతో కరపత్రాల రూపంలో చేస్తున్న దుష్ప్రచారంపై కూడా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. కనుక రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు చేస్తున్న కుట్రలను అర్థం చేసుకుని.. తెలుగుదేశం పార్టీకి మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ఎమ్మెల్యే వెంట నవరత్నాలు కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, వైసీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# సంఘ అభివృద్ధికి కృషి చేయండి.

## నూతన ఆర్యవైశ్య కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే.పి.రవీంద్ర నాథ్ రెడ్డి.



కమలాపురం ఏప్రిల్ 3 (తరణం విలేఖరి):ఆర్యవైశ్య కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.కమలాపురం పట్టణంనుండి కడప జిల్లా రూరల్ కమిటీలో నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య లను వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే సన్మానించారు. ముందుగా ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కమలాపురం నుండి కడప జిల్లా వాసవి మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు చుండూరు జయశ్రీ ,పురుషుల విభాగం ఉపాధ్యక్షులు కామిశెట్టి రమణయ్య,కార్యనిర్వాహక సభ్యులు మాలేపాటి మల్లికార్జున ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా పదవులు పొందిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, మహిళలు, అంబాటి కృష్ణ,వైసిపి నాయకులు ఉత్తమారెడ్డి ఎస్ .ప్రసాద్ రెడ్డి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, ఎన్.సీ .పుల్లారెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, ఆర్. వి. ఎన్ .ర్ రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు

# ఎంపీగా మిథున్ రెడ్డి ఉండడం రాజంపేట ప్రజల దౌర్భాగ్యం

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట .ఏప్రిల్ .3 (తరణం ప్రతినిధి)రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఉండడం రాజంపేట ప్రజల దౌర్భాగ్యమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం రాజంపేటలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డి ఉండడం రాజంపేట ప్రజల దౌర్భాగ్యం అని, ఈ పది సంవత్సరాల్లో ఆయన రాజంపేటకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి రావలసిన మెడికల్ కాలేజ్ ని వాళ్ళ సొంత ఊరికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ ప్రాంతంలో అందరికీ ఉపయోగపడే సాగునీరు తాగునీరుకు

ఉపయోగపడే అన్నమయ్య డ్యాం కొట్టకపోయి సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. బాధ్యతలకు గాని, రైతులకు గాని పూర్తిస్థాయిలో న్యాయం చేయకపోగా మదనపల్లి సిద్ధం సభలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కనీసం గోళం మట్టి కూడా ఎక్కడ ఎత్తిన పాపాన పోలేదనీ, డ్యామ్ నిర్మించడానికి ఎన్ని సంవత్సరాలు పడతాదో తెలియదన్నారు. సస్యశ్యామలమైన ఈ ప్రాంతంలో మీ యొక్క దౌర్జన్యాల కారణంగా ఎలాంటి కొత్త పరిశ్రమలు రాకపోగా ఈ ప్రాంతంలో ఎక్కువగా గ్రానైట్ వ్యాపారం జరుగుతుందనీ, వారి దగ్గర కూడా ఒక బ్లేడుకు 45 వేలు మామూలు వసూలు చేసిన ఘనత మీకే దక్కుతుందనీ, అలాగే ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేవలం 100 కోట్లైతే ఈ రాష్ట్రంలో మీ ఆధ్వర్యంలో జరుగుతున్న మద్యం కుంభకోణం వ్యాపారం వేలకోట్లలో ఉందని, త్వరలో దీనిపైన సమగ్ర విచారణ జరిపి మిమ్మల్ని అందరిని జైలుకు పంపించే రోజులు ఎంతో దూరంలో లేదన్నారు. అలాగే ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా ఇసుక వ్యాపారం ,మట్టి వ్యాపారం, చెట్లు వ్యాపారం చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. ఇప్పటికీ రెండు సార్లు ఎంపీగా పూర్తిచేసుకుని, మూడోసారి నాకు ఒక అవకాశం ఇవ్వమని ప్రజలను ఓట్లు అడిగే అర్హత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి లేదన్నారు. మీకు సిగ్గుగా లేదా ఈ ప్రాంత అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం అవడానికి మీరు కారకులు కాదా అని, కాబట్టి రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సౌమ్యుడు వివాదరహితుడు మంచి పరిపాలన అధ్యక్షుడు అయినటువంటి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపిస్తే కేంద్రంలో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా అవుతారని ,ఈ ప్రాంత అభివృద్ధికి వారు ఎంతో దోహదపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరిప్రసాద్,బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు జనసేన అభ్యర్థి రామకృష్ణ దృష్టికి

## ..బుద్ధ కాశీ,కాండ్రేగుల సత్యనారాయణ



(అనకాపల్లి.ఏప్రియల్03, తరణం ప్రతినిధి)అనకాపల్లి జార్జ్ క్లబ్ ఆవరణలో బుధవారం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులతో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు.రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ ఆహ్వానం మేరకు రామకృష్ణ కు ముందుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయ సమస్యలు పదవి విరమణ చేసిన వారు ప్రభుత్వం ద్వారా పడుతున్న బాధలను రామకృష్ణ కు వివరించారు.సుమారు 120 నెలలుగా డిఏ బకాయిలు రాలేదని పిఆర్సి ఏరియర్స్ ఉసే ఎత్తడం లేదని క్వాంటం 70 సంవత్సరాలకు చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 10 శాతం ఇస్తే వాటిని 7శాతం వైసిపి ప్రభుత్వం తగ్గించి వేసిందని అదే విధంగా హెచ్ఆర్ఏ స్లాబులు కుదించివేసి ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని, తాము ప్రభుత్వం దగ్గర దాచుకున్న పిఎఫ్ అమౌంట్ సైతం దారి మళ్లించి సంవత్సరాలు తరబడిన చెల్లించడం లేదని పదవి విరమణ చేసిన ఉద్యోగులు రామకృష్ణ ముందు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ద్వారా పెన్షన్ ఒకటో తేదీ కి వస్తే చాలు అనే పరిస్థితికి ప్రభుత్వం తీసుకు వచ్చిందని,దీనిపై రామకృష్ణ చలించి ఆవేదన వ్యక్తపరిచి తెలుగుదేశం ప్రభుత్వం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వస్తుందని ఇప్పటికే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ ఉద్యోగాలకు ఒకటవ తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని పెన్షనర్స్ కి కూడా చెల్లించే విధంగాచర్యలు తీసుకుంటామని,పెండింగ్ బకాయిలను దశలవారీగా చెల్లించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,గురువు స్థానాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వంలో దిగజార్చారని ఇది చాలా బాధాకరమని పాఠాలు చెప్పి విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర డ్యూటీలో వేసి మానసిక ఆందోళనకు గురి చేశారని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూసుకుంటామని రామకృష్ణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరీపతి ఎన్ సీ బోసు ఆడారి గంగాధర్ కర్రీ శివ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా...ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడే ప్రచార అనుమతులు పొందాలి...!

## రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, ఏప్రిల్ 3 (పి. వి. ఎస్. వి. ప్రసాదరావు రిటైర్డ్ జర్నలిస్ట్ ): ఎన్నికల ప్రచార కార్యకలాపాల నిర్వహణ కోసం.. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడే ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సాధారణ ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోదలిచే రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ.. సంబందిత రిటర్నింగ్ అధికారుల వద్ద అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా ప్రచార కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. నాయకుల ర్యాలీలు, స్టార్ క్యాంపెయిన్, రోడ్ షో లాంటి కార్యక్రమాల కోసం 48 గంటల ముందే అనుమతి తీసుకోవాలన్నారు. డోర్ టూ డోర్ ప్రచారానికి కూడా పర్మిషన్ తప్పక తీసుకోవాలన్నారు. ఇప్పటికే.. మెడల్ కోడ్ కాండక్ట్ (ఎం.సి.సి.) పై రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మీడియా ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ప్రత్యక్ష ఆధారాలతో ఫిర్యాదు చేస్తే.. తప్పకుండా విచారించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామని, జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మోడల్ కోడ్ ఉల్లంఘన చర్యలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం జరుగుతోందన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి.. ఎన్నికల పోలింగ్ వరకు కూడా ఫార్మ్-6 అభ్యర్ధనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాలో 15 వేల మందికి పైగా విధులను కేటాయించడం జరిగిందన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, హెచ్.ఆర్. పాలసీ నియామక ఉద్యోగులకు మాత్రమే విధులను కేటాయించడం జరిగిందన్నారు. మహిళలకు ఎన్నికల విధుల కేటాయింపులో నియోజకవర్గ పరిధిలోని వారికి డ్యూటీలను అలాట్ చేయడం జరుగుతుందన్నారు. ఈవిఎం ల పరంగా లెక్క ప్రకారం జిల్లాకు సరిపడా మేర సిద్ధంగా ఉన్నాయన్నారు. 14, 15వ తేదీన మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే.. ఈ నెల 13, 14వ తేదీల్లో పివో, ఏపీవో లకు మొదటి విడతలో, మే నెలలో రెండవ విడతలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం అభ్యర్థులు వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించే అడ్వర్టైజ్మెంట్స్ లకు సంబంధించిన రేటింగ్ కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థులు పర్మిషన్ తీసుకున్న ప్రకారమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీల అభ్యర్థులు సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే 48 గంటల ముందే అనుమతులు తీసుకోవాలన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, ఎస్పెండెచర్ మానిటరింగ్ తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఎస్పెండెచర్ మానిటరింగ్ అనేది 12 ప్రత్యేక టీములు ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో త్రీ మెన్ కమిటీ నిర్వహణలో ఉంటుందన్నారు. అలాగే.. షాడో అబ్జర్వేషన్ కూడా 24/7 నిరంతర నిఘా నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు.జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు.ఎన్నికల నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నామినేషన్ కు వచ్చే సమయంలో అర్హతలు, ఆధారాలకు సంబంధించి అనుబంధ పత్రాలును వెంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాకేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.ప్రతాప్ రెడ్డి (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), బి.పాల్ సుధాకర్ (కాంగ్రెస్), ఎం. భరత్ రెడ్డి (వైఎస్ఆర్ సిపి), డా.బి శ్రీనివాసులు (ఆప్) మనోహర్ (సీపీఐఎం) తదితరులతో పాటు.. సంబందిత ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు....

# కల్వర్టు వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా

సిద్ధవటం ఏప్రిల్ 3(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం బద్వేల్ రహదారి భాకరాపేట సమీపంలోని కల్వర్టు వద్ద బుధవారం ఆటో అదుపుతప్పి బోల్తా పడింది ఆటోలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు కల్వర్టుకు ఇరువైపులా రక్షణ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదం జరుగుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ కూడా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు



# విశాఖ కేజీహెచ్ నర్సింగ్ కళాశాలలో ర్యాగింగ్ భూతం

### ఏపీ సీఎం జగన్ కు లేఖ రాసిన ఓ విద్యార్థిని
### విచారణకు ఆదేశించిన కలెక్టర్ మల్లికార్జున
### విచారణాధికారులుగా ఆర్డీవో,సూపరింటెండెంట్



(విశాఖపట్నం.ఏప్రిల్ 03, తరణం ప్రతినిధి)విశాఖ కేజీహెచ్ నర్సింగ్ కళాశాలలో ర్యాగింగ్ భూతం జడలు విప్పింది.ఇక్కడ జరుగుతున్న దారుణాల్ని ఓ విద్యార్థిని నేరుగా ఏపీ సీఎం జగన్కే లేఖ రాయడం సంచలనం కలిగిం చింది. దీంతో తక్షణమే ఈ విషయమై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు.విచారణాధికారులుగా ఆర్డీవో,ఆస్పత్రి సూపరింటెండెంట్లను నియమించారు.ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయని.ఇక్కడి సిబ్బంది ఇది మా రాజ్యం, ఇక్కడ రాజ్యాంగమే అమలు చేయాలి అన్నట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు ఏపీ ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని కోరారు.ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా..బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని.. నర్సింగ్ కళాశాలలో జరుగుతున్న తంతును చూసి పలుమార్లు ఆత్మహత్యకు పాల్పడ్డానని,ఎన్నోసార్లు పారిపోవాలనిపించిందని, తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని పోగొట్టుకోకూడదనే భావనతో మిన్నకుండిపోయానని ఆ లేఖలో ప్రస్తావించింది. సీనియర్ల కంటే ప్రిన్సిపాల్, ట్యూటర్లే ర్యాగింగు పాల్పడుతున్నారని, విద్యార్థినుల పట్ల ఇక్కడి సిబ్బంది అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని స్పష్టం చేసింది.ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యవల్లి,ట్యూటర్లు,సిబ్బంది ఓ ముఠాగా ఏర్పడి ఓ అవినీతి సామ్రాజ్యాన్నే ఏర్పాటుచేశారని,ఇక్కడి భోజనాన్ని బయట పందులు కూడా తినవని ఆవేదన వ్యక్తం చేసింది.ప్రభుత్వం అందజేస్తున్న ఉపకార వేతనాల నుంచి విద్యార్థినుల వద్ద రూ.3వేల నుంచి రూ.5వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించింది. ఏదో ఓ సందర్భం పేరిట పేదల్కైన తమ వద్ద నుంచి డబ్బులు వసూలుచేశారని, ఇక్కడి భోజనాన్ని బయట పందులు కూడా తినవని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం అందజేస్తున్న ఉపకార వేతనాల నుంచి విద్యార్థినుల వద్ద రూ.3వేల నుంచి రూ.5వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించింది. ఏదో ఓ సందర్భం పేరిట పేదల్కైన తమ వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొంది.వంగి వంగి నమస్కారాలు పెట్టాల్సిందేఇక్కడి వసతులు కూడా దారుణంగా ఉన్నాయని, విద్యార్థినులతోనే అన్ని పనులు తాము చదివే కోర్సుకు ఇక్కడ చేస్తున్న పనులకు పొంతన లేకుండా పోయిందని తెలియజేసింది.రోజుకు ఎన్నిసార్లు కనిపించినా సిబ్బందికి వంగి వంగి నమస్కారాలు పెట్టాల్సిందేనని, వారిని అన్ని విధాలా సంతృప్తి పరిస్తేనే తమకు సెలవులిస్తుంటారని,తమను అన్ని విధాలా కట్టుబానిసల్లా చూస్తుంటారని ఆరోపించింది. చీరలు కాకుండా చుడీదార్లలోనే రమ్మంటున్నారని,పురుష ట్యూటర్లు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించింది. క్లినికల్ పేరిట వేధిస్తున్నారని, ఇక్కడ జరుగుతున్న తంతును బయట పడకుండా ఉండేందుకు వివిధ వర్గాలకు సొమ్ములు ముట్టజెబుతున్నారని, అందుకోసం కొంతమొత్తాన్ని ముందే సిద్ధం చేసుకున్నారని పేర్కొంది.పై వాళ్లను పూజించాల్సిందేనని,అర్హత లేని వాళ్లంగా ఇక్కడ సిబ్బందిగా ఉన్నారని, అనుభవం లేనివాళ్లు పని చేస్తున్నారని, ఇక్కడ జరుగుతున్న తంతుపై విచారణ జరిపించి, ప్రిన్సిపాల్తో పాటు ఆమెకు సహకరిస్తున్న సిబ్బందిపైనా చర్యలు చేపట్టాలని సదరు విద్యార్థిని సీఎం జగన్కు రాసిన లేఖలో స్పష్టం చేసింది.కావాలనే చేస్తున్నారుఇదే విషయాన్ని కేజీహెచ్ అధికారుల వద్ద ప్రస్తావించగా ఓ విద్యార్థిని తన తరగతిలో ఫెయిలయ్యిందని, ఆ తర్వాత సప్లిమెంటరీలో పాసైందని, తాను మానసికంగా బాధపడుతోం దని అందుకే అలా లేఖ రాసి ఉంటుందని అనుమానిస్తున్నామన్నారు. చట్టపరంగా ఎవరు నిబంధనలు ఉల్లంఘించినా తీసుకునే చర్యలకు బాధ్యులుగా ఉండాల్సిందేనన్నారు.

# గత పదేళ్ల లో ఎంపీ గా రాజకీయన్ని వ్యాపారంగా మార్చారు.

### డబ్బు తో విలువకట్టి ఓట్లు కొంటున్నారు.
### మైనార్టీల కు సిఏఏ, ఎన్ఆర్సి గురించి ఆందోళన వద్దు.
### బీజేపీ మైనార్టీ ల పక్ష పాత పార్టీ.
### తాను ముఖ్య మంత్రి గా ఎన్నో అభివృద్ధి పనులు చేశాను.
### బిజెపి టిడిపి జనసేన పార్టీ ల ఆత్మీయ సమావేశం లో మాజీ ముఖ్య మంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.



మదనపల్లి ఏప్రిల్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :గత పదేళ్ల లో ఎంపీ గా రాజకీయన్ని వ్యాపారంగా మార్చారని మాజీ ముఖ్య మంత్రి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక ఆర్య వైశ్యా కళ్యాణ మండపం లో బిజెపి టిడిపి జనసేన పార్టీ ల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు తో విలువకట్టి ఓట్లు కొంటున్నారని విమర్శలు గుప్పించారు. మైనార్టీల కు సిఏఏ, ఎన్ఆర్సి గురించి ఆందోళన వద్దు భరోసా యిచ్చారు.బీజేపీ మైనార్టీ ల పక్ష పాత పార్టీ అని, మైనార్టీ ల గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎంపీ లకు ఈ ఎన్నికల్లో బిజెపి టికెట్లు నిరాకరించిందని స్పష్టం చేశారు. జిల్లాల పునర్విభజనలో మదనపల్లి చాలా అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో టిడిపి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాగానే తనను ఎంపీగా గెలిపిస్తే చంద్రబాబుతో మాట్లాడి మదనపల్లికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది జిల్లా ఏర్పాటు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని త్వరలో జరగబోయే ఎన్నికల్లో అవినీతి అక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి పోలీస్ రాజ్యం కోరుకుంటారో లేదా సంక్షేమ పాలన అందించి సమన్యాయం చేసే వారికి అవకాశం ఇస్తారో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. తాను ముఖ్య మంత్రి గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, బిజెపి నాయకత్వం కోరిక మేరకు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడానికి మీ ముందుకు రావడం జరిగిందని వివరించారు. ఉమ్మడి రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ కు ఎంత అన్యాయం జరిగిందో అన్నమయ్య జిల్లా ఏర్పాటు లో మదనపల్లికి అంతే అన్యాయం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలు ప్రధానమంత్రిగా అవినీతి ఆరోపణలు లేని నాయకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నారని గుర్తు చేశారు. మేలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఓటు పువ్వు గుర్తుపైన ఒక ఓటు సైకిల్ గుర్తు పైన వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఉమ్మడి పార్టీల టిడిపి అభ్యర్థి షాజహాన్ భాష మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకుంటే అందరికీ అందుబాటులో ఉంటారని అలాగే కేంద్రమంత్రి కావడం జరుగు తుందని తెలిపారు. ఆయనతో కలిసి తాను శాసనసభ్యులుగా పనిచేసిన రోజులను గుర్తు చేసుకుంటూ ఆనాడు 300 కోట్లు మైనార్టీ బడ్జెట్ ఉంటే దాన్ని 1150 కోట్లకు పెంచిన ఘనత కిరణ్ కుమార్ రెడ్డికి ఉందన్నారు. అప్పుల ఊబి లో కూరుకు పోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సమర్థవంతంగా పాలన సాగాలంటే కేంద్ర సహకారం ఎంతో ఉందని దాన్ని ముందుచూపుతో గుర్తించి చంద్రబాబు నాయుడు ఎన్డీఏలో చేరడం జరిగిందని వివరించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించడానికి క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది కలికిరి అని అదే పరిస్థితి పార్లమెంట్ పరిధిలో జరగాలంటే కిరణ్ కుమార్ రెడ్డి నాయకత్వం ఎంతో అవసరం ఉందని పేర్కొన్నారు. నాయకులు రాటకొండ బాబు రెడ్డి, రాందాస్ చౌదరి, శ్రీరామ్ చినబాబు, శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోకుండా బాధ్యత గా పని చేయాలన్నారు. గ్రామస్థాయి నుంచి అభ్యర్థుల గురించి ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎస్ ఏ మస్తాన్, నీలకంఠ, ఆకుల కృష్ణ మూర్తి, యాలగిరి దొర స్వామి నాయుడు, బర్నే పల్లి రవికుమార్, జెకె వర్మ, భగవాన్, హర్ష వర్ధన్ రెడ్డి, సాయి లోకేష్, చల్లపల్లి నరసింహ రెడ్డి, ముజిబ్ హుసేన్, నరేంద్ర బాబు, మల్లికార్జున నాయుడు, డాన్స్ రెడ్డెన్న, దారం అనిత, మోడెం సిద్దప్ప, జంగాల శివరాం రాయల్, నాదెళ్ల విద్యా సాగర్, పఠాన్ ఖాదర్ ఖాన్ తో పాటు టిడిపి జనసేన బిజెపి పార్టీ ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 14 వరకు ఓటు నమోదుకు అవకాశం...

### 10 గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు..
### ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత విమర్శలు చేయొద్దు..
### జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్



నెల్లూరు ఏప్రిల్ 3(తరణం బ్యూరో )భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 14వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, అప్పటివరకు వచ్చిన ఓటరు నమోదు దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 14 వరకు తమకు అందిన ఫామ్ 6, 6ఎ, 8 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20,44,815 మంది ఓటర్లు గా నమోదయి ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 7971 ఫామ్ 6 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మే 13 పోలింగ్ రోజున ఓటరు జాబితాలో చిన్న చిన్న తప్పులు, ఫోటోలు సరిగా లేకపోయినా భారత ఎన్నికల సంఘం సూచించిన పది గుర్తింపు కార్డులో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కూడా ఈ కళాశాలలోని చేపట్టనున్నట్లు చెప్పారు.రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రచారంలో వినియోగించే వాహనాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రచురించే రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలకు ఎం సి ఎం సి నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. తమ పరిధిలోని అన్ని అనుమతులను కూడా ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో మంజూరు చేస్తున్నట్లు, పార్టీల అభ్యర్థులందరూ కూడా ముందస్తు అనుమతులు తీసుకుని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం..

### వెంకటగిరి అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ



నెల్లూరు ఏప్రిల్ 3(తరణం బ్యూరో )అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వెంకటగిరి టిడిపి అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ తెలిపారు.సైదాపురంలో టిడిపి అద్వర్యంలో నిర్వహించిన ఎన్ని కల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి వచ్చే ఎన్నికల్లో తనకు ఓట్లేసి గెలిపించాలని కోరారు.టిడిపి అద్వర్యంలో మండల కేంద్రమైన సైదాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధుల్లో పూలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభ్యర్థిని లక్ష్మీ సాయి ప్రియ ఇంటింటికి వెళ్ళి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పదకాలను వివరించి ప్రజలకు కర పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ సాయి ప్రియ మాట్లాడుతూ...త్వరలో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.అభివృద్ధి,సంక్షేమం ఆయనతోనే సాధ్యమన్నారు.వెంకటగిరి నుండి నిలిచిన తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తానంకి నానాజీ, తిరుపతి పార్లమెంటు రైతు ఉప అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు,మండల అధ్యక్షుడు మోహన్ క్రిష్ణా రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉప అధ్యక్షుడు రాజశేఖర్ రాజు, శ్రీనివాసులు నాయుడు, దిలీప్ కుమార్. ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లకూరులో ఎన్నికల ప్రచారం జోరు..

### మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్





నెల్లూరు ఏప్రిల్ 3(తరణం బ్యూరో )ఎన్నికల ప్రచారాలు ఊపందుకున్నాయి..చిల్లకూరు మండలంలోని బూదనం. రెట్టపల్లి,ఓడూరు గ్రామాల్లో టిడిపి అద్వర్యంలో ప్రచారం జరిగింది. గూడూరు టిడిపి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ప్రచార వాహనంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్ధించారు.చిల్లకూరు మండలంలోని బూదనం, రెట్టపల్లి, ఓడూరు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గూడూరు టిడిపి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.గ్రామాల్లోని వీదుల్లో వాహనంపై ఎన్నికల ప్రచారం చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లేసి గెలిపించాలని అభ్యర్ధించారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు.టిడిపి చేపట్టిన సూపర్ సిక్స్ పదకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, చెంచుక్రిష్ణయ్య, అన్నం మునిశేఖర్ గౌడ్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాండ్లపల్లి లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం...



లక్కిరెడ్డిపల్లి. ఏప్రిల్ 03 తరణం విలేఖరి మండలంలో దప్పేపల్లి గ్రామపంచాయతీ వేములవాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు పాటలు మరియు డాన్స్ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ప్రచారంలో ప్రజాదరణ రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తుంది...

## మళ్ళీ వైసిపి ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

## 34,వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి ఝాన్సీ,ఎమ్మెల్యే వాసుపల్లి



(విశాఖపట్నం.ఏప్రియల్03, తరణం ప్రతినిధి)ధర్మానికి అధర్మానికి...నీతికి అవినీతికి...పెత్తందారులకు పేదలకు జరుగుతున్న యుద్ధంలో ప్రజల గుండెచప్పుడు జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఉంటారని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి రోడ్డు షో ప్రచార యాత్ర కు బొత్స ఝాన్సీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఆమెతోపాటు నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి,వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ ప్రచారంలో ప్రసంగించి ఓటర్లను ఆకట్టుకున్నారు.34 వార్డులో అచ్చిమ్మపేట వద్ద రోడ్డు షో ప్రారంభమై డాల్ఫిన్ రోడ్డు మీదగా 75 అడుగుల రోడ్డు వయా భూపేష్ నగర్ జెండా చెట్టు,లక్ష్మీదేవి పేట నేతాజీ నగర్ ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈమేరకు బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ప్రచారంలో అడుగడుగునా హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతుంటే వైసిపి ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసం రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తున్నాయన్నారు.స్థానిక ఎమ్మెల్యే గణేష్ కుమార్ అంటే మొదటి ప్రథమ గణపతి వరాలు ఇచ్చే మాదిరిగా ఇక్కడి ప్రజలకు ఏ కష్టమొచ్చినా వారి గడప వద్దకు వెళ్లి సమస్య తీర్చే నాయకుడు అంటే ఎంతో అభిమానం చూపిస్తుండడం దక్షిణ నియోజకవర్గం గెలుపుకు చిహ్నం అన్నారు. విశాఖ ఆడపడుచు గా తనని కూడా ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకుంటే జగనన్న ప్రభుత్వంలో పాత పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 34వ వార్డులో రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ, నూతన హాస్పటల్ నిర్మాణం, కళ్యాణ మండపాలు,సామాజిక భవనాలు తోట పద్మావతి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగే అన్నారు.తనకు మళ్ళీ ఒక ఛాన్స్ ఇచ్చి,బొత్స ఝాన్సీ కి మనమంతా అఖండ మెజార్టీతో గెలిపించుకుంటే కొండంత అండగా ఉంటామని వెల్లడించారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆయన ఎన్నో బటన్లు నొక్కి రూపాయి లంచం లేకుండా ప్రజల ఖాతాల్లోకి లక్షల కోట్ల రూపాయలు చేర్చారన్నారు. 2024 ఎన్నికల్లో రుణం తీర్చుకునే అవకాశం గా ప్రజలు మా కోసం మే 13 ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కాలని అవి ఒకటి ఎంపీ కి,మరొకటి ఎమ్మెల్యే కి ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించుకొని జగనన్నకు కానుకగా అందజేయాలని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో 34వార్డు వైసిపి నాయకులు లింగాల శ్రీను, లండా రమణ,వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేమంతా సిద్ధం బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రజలకు అరుంధతి సినిమా చూపించి వెళ్లిపోయాడు.

## వరాలజల్లు కురిపిస్తారని ఆశిస్తే మొండి చేయి చూపారు.

## బీయస్పీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం.



మదనపల్లి ఏప్రిల్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మేమంతా సిద్ధం మదనపల్లి బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అరుంధతి సినిమా చూపించి వెళ్లి పోయారని బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం విమర్శలు గుప్పించారు. బుధవారం స్థానిక సొసైటీ కాలనీ నందు తమ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మదనపల్లి పర్యటనలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి వరాలు జల్లు కురిపిస్తారని అందరూ ఊహిస్తే గతంలో ఇచ్చిన హామీలు ఉసేత్తకుండామొండి చేయి చూపారన్నారు. మదనపల్లె కేంద్రంగా జిల్లా చేయకుండా మోసం చేసిన పార్టీ వైకాపా అన్నారు. బిటి కళాశాలను యూనివర్సిటీ చేశామని, హంద్రీనీవా కాలువను అభివృద్ధి చేస్తామని చెప్పి వాటిని విస్మరించారని ఎద్దేవా చేశారు. మదనపల్లిలో మెడికల్ కళాశాల పనులు వేగం పెంచడం లో ముఖ్యమంత్రి న్యాయం చేయలేదన్నారు. బిజెపి వ్యవస్థలను సర్వ నాశనం చేసిందని నిప్పులు చెరిగారు. పారిశ్రామికంగా మదనపల్లె ను అభివృద్ధి చేయడానికి హామీలు ఇస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. మదనపల్లెలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ మరియు డిఎస్పి లు ఇతర పార్టీలకు ఎన్నికల ప్రచారంలో అనుమతులు ఇవ్వడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు చేశారు. బియస్పీ పార్టీ అభ్యర్థులు ప్రచారం చేసుకోవటానికి వీలు లేకుండా అధికారులు అనుమతులు నిరాక రించడాన్ని ఖండించారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో మందు డబ్బులు ఏరులై పారిన ఆర్వో కు కనబడ లేదా అని ప్రశ్నించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులకు ఏనుగు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అధికారుల్నే మీ దగ్గరకు తీసుకువస్తా...

## మేము కూడా పెన్షన్లు ఇంటికే పంపిస్తాం

## పెన్షన్‌దారులకు హామీ ఇచ్చిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు ఏప్రిల్ 3(తరణం బ్యూరో )పెన్షన్ విషయాన్ని...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆరోపించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 45వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.పెన్షన్ విషయాన్ని వైసీపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. చంద్రబాబు కానీ...తెలుగుదేశం పార్టీ నాయకులు కానీ...1వతేదీ పెన్షన్లు ఇవ్వవద్దని చెప్పలేదన్నారు. ఖచ్చితంగా 1వతేదీనే పింఛన్లు ఇవ్వాలని చెప్పామని...అలాగే వృద్ధులకి వాళ్ల ఇంటికే వెళ్లి పింఛను ఇవ్వాలన్నారు. ఖజానాలో డబ్బులు లేక...1వతేదీ ఇవ్వలేక...ఓడీ తెచ్చుకోలేక...ప్రతీ నెలా ఓడీ తెచ్చుకుంటున్నారని...ఈ నెల రాలేదని...అందుకనే పెన్షన్‌దారులకి పెన్షన్ ఇవ్వలేకపోయారన్నారు. వాలంటీర్లు రాజీనామా చేస్తారన్నది అది వాళ్ల వ్యక్తిగత విషయమని చెప్పారు. దానిపైన నేను ఎలాంటి కామెంట్ చేయనని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే... పెన్షన్ దారుడి ఇంటికే తాము కూడా పెన్షన్ పంపిస్తామని హామీ ఇచ్చారు. ఆత్మకూరు బస్టాండ్ ఆ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఇళ్ల సమస్య ఉందన్నారు. సార్ ప్రతీ నాయకుడు వస్తున్నాడు...ఏ చెబుతున్నారు...వెళ్లిపోతున్నారే తప్ప...మాకు న్యాయం చేయడం లేదని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వారి చేతిలో ఉందని...మా చేతిలో లేదన్నారు. మేము అధికారంలోకి రాగానే...మీ ఇంటి వద్దకే అధికారుల్ని తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకి హామీ ఇచ్చారు. సర్వేపల్లి కాలువ, పెన్నా రివర్ వద్ద ఉన్న కట్టను కొట్టేసిందంతా వైసీపీ వాళ్లేనని ఆరోపించారు. ఇవన్నీ అలా కొట్టేయకూడదని...అందరితో సంప్రదింపులు జరిగిన తరువాతే చేయాలన్నారు. అమరావతి రాజధాని ల్యాండ్ పుల్లింగ్ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2015 జనవరి 1 జీవో ఇస్తే... 2015 ఫిబ్రవరి 15వతేదీకి కేవలం 54 రోజుల్లో 34వేల ఎకరాల్లో ల్యాండ్ పుల్లింగ్ ద్వారా ప్రభుత్వానికి చేసి పెట్టారని గుర్తు చేశారు. అది ఒక్క చిన్న లిటికేషన్ లేకుండా చేశారన్నారు. ఉదయం ఆరు నుంచి రాత్రి 12 గంటల వరకు అధికారులను తీసుకెళ్లి డోర్ టూ డోర్ తిరగడం జరిగిందన్నారు. దాదాపు 29వేల మంది రైతుల్ని సంప్రదించి వారికి క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు. ఇది ప్రపంచంలోనే ఓ రికార్డ్ అని అన్నారు. 2014 నుంచి 2019 వరకు నేను మంత్రిగా ఉన్న సమయంలో ఒక్క ఇల్లు కూడా కొట్టలేదన్నారు. ఖచ్చితంగా వచ్చేది మన ప్రభుత్వమే... రాగానే అధికారులందరిని మీ ఇంటి వద్దకు తీసుకువచ్చి...సమస్యను పరిష్కరిస్తానని...అలాగే ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# నేడు నడివీధి గంగ జాతర



ఒంటిమిట్ట ఏప్రిల్ 3 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో గురువారం నడివీధి గంగ జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఒంటిమిట్ట గ్రామములోని పురవీధులలో రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఎటు చూసినా పండు వెన్నెలను తలపించేలా విద్యుత్ కాంతులు వెదగలుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారని గ్రామస్తులు అన్నారు. అమ్మవారు గురువారం తెల్లవారుజామున బాజా భజంత్రీలు నడుమ, పెద్ద సంఖ్యలో బాణాసంచా పేలుస్తూ ఆసాదుల స్వాగతల నడుమ అమ్మవారినిఆలయానికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. బుధవారం రాత్రి ఆలయం వద్ద ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు వెల్లడించారు.

# మేమంతా సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు.

## అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్ఏ కరీముల్లా.




మదనపల్లి ఏప్రిల్ 3, :మేమంతా సిద్ధం మదనపల్లి బహిరంగ సభను విజయ వంతం చేసిన ప్రజలకు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్ఏ కరీముల్లా ధన్యవాదాలు తెలిపారు. బుధవారం స్థానిక 14 వ వార్డు నందు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అన్నమయ్య జిల్లాలో కొనసాగించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర తో పాటు మదనపల్లెలో జరిగిన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుంచి హాజరైన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, ముస్లిం మైనారిటీ లు, జగనన్న అభిమానులు, మహిళలు, యువత పాల్గొని విజయవంతం చేయడంలో భాగస్వాములైనందుకు కృతజ్ఞతలు చెప్పారు. అదే విధంగా మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అన్నమయ్య జిల్లా లో వైఎస్ఆర్సిపి రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ను, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిలను ఆశీర్వదించి పార్లమెంటు మరియు శాసనసభలకు పంపాలని కోరారు. అలాగే అన్నమయ్య జిల్లా లో గల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి గెలిపించి జిల్లా మరింత అభివృద్ధి చెందడానికి, కులమత రాజకీయాలకతీతంగా పేదలందరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించేందుకు వారిని ఆశీర్వదించాలన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ధిని చేకూర్చిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ఉందన్నారు. ఇదే పరిస్థితి రానున్న ఐదేళ్ళు కొనసాగేందుకు తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బి సి నాయకుడు సుబ్బరాయుడు త్వరగా కోలుకోవాలి

## -బి సి సంక్షేమ సంఘనాయకుల ఆకాంక్ష.

## -బి సి సంక్షేమ సంఘనాయకుల ఆర్థికసహాయం.



కడప, చిన్న చౌక్, ఏప్రిల్-03-(తరణం విలేఖరి)-బి సి సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శిగా, వార్త విలేఖరిగా పనిచేస్తున్న నంద్యాల సుబ్బరాయుడు ఇటీవల ప్రమాదవశాత్తు తీవ్ర గాయాల పాలయ్యారు. బి సి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో బుధవారం కడప నగరం 2వ డివిజన్ చలమారెడ్డిపల్లిలో ఉన్న సుబ్బరాయుడు స్వగృహాన్ని సందర్శించి,ప్రమాదానికిగురైచికిత్సపొందుతున్న సుబ్బారాయుడుని పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. బి సి సంక్షేమ సంఘానికి సేవలందిస్తున్న సుబ్బరాయుడు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ప్రధాన కార్యదర్శి మల్కానీ త్రివిక్రమ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.నటరాజ్, జిల్లా కోశాధికారి ఎం.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ల గంగయ్యలు సుబ్బరాయుడుని కలిసి పరామర్శించారు.

# రిజిస్ట్రేషన్ తప్పనిసరి



ఒంటిమిట్ట ఏప్రిల్ 3 తరణం విలేఖరి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు కెరియర్ గైడెన్స్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ధనలక్ష్మి అన్నారు. ఆమె బుధవారం ఒంటిమిట్ట మానవ వనరుల కేంద్రం ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆమె ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తరల్ మరియు ఎల్ ఐ పి పరీక్షల యొక్క ఎండ్ లైన్ మార్కులను అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు విద్యా కానుక లో భాగంగా అందిస్తున్న షూ కొలతలను యాప్ లో నమోదు చేయాలన్నారు. వాటిని ఎంఈఓ లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ఒకసారి క్రాస్ చెక్ చేయాలని సూచించారు. ప్రతి హై స్కూల్ లోనూ ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులను నమోదు చేయాలని, వారికి పాఠశాల స్థాయిలో పోటీలను నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 19 లేదా 20వ తేదీలలో వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని పూర్తిచేసి వైఎస్సార్ కడప జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని వారు కోరారు.

# సైబర్ నేరాలు చేసిన వారిపై కఠిన చర్యలు

### సైబరాబాద్ పోలీస్ కమీషనర్..అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో సమన్వయంతో, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, అవినాష్ మొహంతి, కె. నర్సింహ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, క్రైమ్స్, సైబరాబాద్ (ఇంఛార్జి సైబర్ క్రైమ్స్ , సైబరాబాద్) సైబరాబాద్‌లోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో సైబర్ క్రైమ్‌ల కోసం సైబర్ యోధులకు అంకితమైన సిమ్ కార్డ్‌లతో పాటు కొత్త మొబైల్ ఫోన్‌లను అందించడాన్ని పర్యవేక్షించారు. 1930 నాటికి పోలీసు స్టేషన్‌లకు ప్రత్యక్ష ప్రాప్యతను అందించడం ద్వారా చట్ట అమలుకు బాధితుల యాక్సెస్‌ను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరికరాల పంపిణీ సైబరాబాద్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది, ఇది సైబర్ సెక్యూరిటీ చర్యలను మెరుగుపరచడానికి సైబర్ క్రిమినల్ కార్యకలాపాల ద్వారా ఎదురవుతున్న పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అధికారులు చేసిన సమిష్టి ప్రయత్నాన్ని సూచిస్తుంది. ఈ వ్యూహాత్మక దశ పౌరులను రక్షించడానికి సైబర్ బెదిరింపులకు త్వరిత ప్రతిస్పందన, పరిష్కారాన్ని నిర్ధారించడానికి చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీల నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, క్రైమ్స్, సైబరాబాద్, నిర్దిష్ట ఆదేశాలతో సైబర్ యోధులను (సైబర్ క్రైమ్ పిసిలు) ఉద్దేశించి ప్రసంగించారు. టీఎస్ సీఎస్ బి అందించిన ప్రత్యేక నంబర్ ద్వారా చేసిన కాల్‌లను స్వీకరించడం, బాధ్యతతో ప్రతిస్పందించడం, ఫిర్యాదును దాఖలు చేసే ప్రక్రియ ద్వారా బాధితుడికి మార్గనిర్దేశం చేయడం సైబర్ వారియర్‌లకు బాధ్యత వహిస్తారు. 1930 నుండి మళ్లించబడిన అన్ని స్టేటస్ కాల్‌లను స్వీకరించడానికి, పిటిషన్ స్థితిని మర్యాదపూర్వకంగా తెలియజేయడానికి సైబర్ వారియర్‌లు బాధ్యత వహిస్తారు. అదనపు సమాచారాన్ని సేకరించడానికి సరైన మార్గదర్శకత్వం అందించడానికి ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో నేరాలను





నివేదించే బాధితులను సైబర్ వారియర్‌లు ముందుగా సంప్రదించాలి. %ఖఖ.ఎఎవతీ-ఎతీఅవ.స్రశీజ.అఅ%లో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సంఘటనను నివేదించే ప్రక్రియ ద్వారా బాధితులకు మార్గనిర్దేశం చేసే బాధ్యత సైబర్ వారియర్‌లకు అప్పగించబడింది, వారు అవసరమైన సహాయాన్ని అందుకుంటున్నారని, వారి రికార్డుల కోసం రసీదు వారికి అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ ఏసీపీ బి.రవీందర్ రెడ్డి, సైబరాబాద్ ఏసీపీ, సీఓఈ చంద్రకాంత్, ఇన్ స్పెక్టర్లు ఎస్.రమేష్, రవి, నరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, అజయ్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న నేటితరానికి ఆదర్శం

### గౌడ సంక్షేమ సంఘం ఘన నివాళి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ..మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలను ఏకంచేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. గోల్కొండ కోటను జయించిన చరితార్థుడికి తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని, ట్యాంక్ బండ్ పై ఆయన భారీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. తద్వారా భావితరాలకు సర్దార్ సర్వాయి పాపన్న ఔన్నత్యాన్ని వివరించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్, మెయిన్, యూత్ కమిటి సభ్యులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల మద్దతు కోసం జిల్లా నాయకులు ప్రయత్నాలు

### యువతలో మంచి పట్టున్న నేతగా.
### .గుండ్ల మహేందర్ రెడ్డి

పఠాన్ చేరు, ఏప్రిల్ 03 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారం ప్రాంతంలోని రాజకీయాల్లో మంచి పట్టున్న నేతగా గుండ్ల మహేందర్ రెడ్డికి మంచి పేరు ఉంది. ఈ మధ్య జరిగిన తెలంగాణ సాధారణ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీని వీడి బీఎస్పి పార్టీలో చేరిన ఈ నేతకు బొల్లారం వ్యాప్తంగా యువత మెచ్చిన నేతగా యువతలో మంచి పట్టు ఉంది. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ నేత ప్రత్యేక ముద్ర వేయనున్నారు. ఈ నేత అడుగులు ఎటువైపు పడనున్నాయి, తన మద్దతు ఏ పార్టీ నాయకునికి ఇవ్వనున్నారు, అనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది, గత అసెంబ్లీ ఎన్నికలలో బిఎస్పి అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో ధీటుగా ఓట్లు సాధించారు. మాస్ లీడర్ గా ఎప్పుడు ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ముందుకు వెళ్ళుతున్నారు. గత కరోనా సమయంలో తన వార్డు లోని ప్రజలకు నిత్యావసర వస్తువుల దగ్గరుండి అందజేసి, మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులకు సైతం అందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. తన ఆరో వార్డులో పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను దగ్గర ఉండి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, తన ప్రజలకు తలలో నాలుక



వ్యవహరించారు. ఏది ఏమైనా పార్లమెంటు ఎన్నికల్లో ఆయన ఏ పార్టీ వైపు మొగ్గు చూపతారో ఇతర పార్టీలకు ఎంతో కొంత ప్రభావం చూపే అవకాశం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# శేరిలింగంపల్లి ప్రజాలకు అందుబాటులో ఉంటా, ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (తరణం ప్రతినిధి): హైదరనగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీ కళ మందిర్ లో పర్యటించి స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అందర్ గ్రౌండ్ డ్రైనేజ సమస్యను ప్రజలు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, వారి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ లు జనకిరమరాజు, భాను ప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, ప్రసాద్, కృష్ణ మూర్తి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై వివిధ పార్టీలతో సమావేశం
# జిల్లా కలెక్టర్ ఆశిష్

నిర్మల్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో) వివిధరాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలసి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని తెలిపారు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, ముధోల్, నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గం పరిధిలో 382 కంట్రోల్ యూనిట్లు, 382 బ్యాలెట్ యూనిట్లు, 413 వివి ప్యాట్ లు కేటాయించగా, ఖానాపూర్ నియోజకవర్గానికి 385 కంట్రోల్ యూనిట్ లు, 385 బ్యాలెట్ యూనిట్లు, 415 వివి ప్యాట్ లను, ఆలాగే ముధోల్ నియోజకవర్గంలో కంట్రోల్ యూనిట్లు 388, బ్యాలెట్ యూనిట్లు 388, 419 వివి ప్యాట్ లను ఆన్ లైన్ విధానం ద్వారా ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి దశ ర్యాండమైజేషన్ కు సంబంధించిన రిపోర్టు కాపీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు,



ప్రతినిధులు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరి పాటించాలని అన్నారు. ప్రచారానికి, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సువిధ యాప్ ద్వారా అనుమతులు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనలను పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు అరికట్టేందుకు చర్యలు, ఫోన్స్ సిమ్లా పంపిణీ

### జిల్లా ఎస్పి డా., జానకి షర్మిల



నిర్మల్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో) సైబర్ నేరాలను అరికట్టిసైబర్ భాదితులకు మెరుగైన సేవలను అంధించేదుకు సైబర్ వారియర్స్ ఏర్పాటుచేసి చర్యలు తీసుకునే విధంగా చేస్తున్నామని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు ఇందుకోసం పోలీస్ స్టేషన్ వారిగా సైబర్ వారియర్స్ కు ఫోన్స్, సిమ్స్ పంపిణీ చేశారు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డి.జి.పి. శిఖా గోయల్ ఆదేశాల మేరకు ఫోన్స్, సిమ్స్ పంపిణీ జర్గిందని అన్నారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీసు స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను ఏర్పాటు చేసిసైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930 కి కాల్ చేసి గాని, ఎన్సిఆర్పి పోర్టల్ ద్వారా నైన ఫిర్యాదు నమోదు చేసుకున్న అనంతరం వల్ల అప్లికేషన్ స్టేటస్ ను తెలుసుకోవడానికి తిరిగి 1930 కాల్ చేసిన వెంబడే తమ ఏరియా లో గల సైబర్ వారియర్ కు సులువుగా ఫోన్ కనెక్ట్ అయి తమ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుంటుందని అన్నారు. జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలనీ ఎస్పీ తెలిపారుఈ కార్యక్రమంలో నిర్మల్ సైబర్ సెల్ ఇంచార్జ్ డియస్పి శివ భాస్కర్, ఇన్స్పెక్టర్ వెంకట రమణ, అన్ని పోలీస్ స్టేషన్ ల సైబర్ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి పెళ్లికి పుస్తే మట్టెలు బహుకరించిన కృష్ణంరాజు



ఖానాపూర్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టలు బహుకరించి కృష్ణంరాజు మానవత్వం చాటుకున్నాడుఆర్థికంగా ఇబ్బందులు తెలుసు కునిశ్రీమతి శ్రీలక్ష్మి బక్కన్నగౌడ్ ఏకైక కుమార్తె వివాహానికి బుదవారం పసుపు కుంకుమ, మంగళ సూత్రం ( పూస్తే,మట్టెలు ) కుటుంబానికి కృష్ణంరాజు ఓకే ఆర్ ఫౌండేషన్ సభ్యులచే కుటుంబానికి లింగాపూర్ లో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓ కే అర్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల్ వారి వివాహ మహోత్సవ వేడుకలోపాల్గొన్న..గారెల వెంకటేష్ ముదిరాజ్, బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల, తెల్లాపూర్ రోడ్ రవీందర్ రెడ్డి గార్డెన్స్ లో కొత్వాల్ అనిత, అంభయ్య ల ఏకైక కుమార్తె యోగా శిక్షకురాలు లావణ్య తో సోనాయిల లక్ష్మి అనంతయ్య ల తృతీయ పుత్రుడు ప్రవీణ్ కుమార్ ల వివాహ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న పతాంజలి ఉచిత శిక్షణ యోగ గురుజి గారెల వెంకటేష్ ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..నూతన దంపతులు ఇద్దరు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఆదర్శంగా బతకాలని దీవించారు గిరి, పతంజలి యోగ శిక్షకులు సినిమా నిర్మాత ప్రసాద్, శివకుమార్, నేతాజీనగర్ ఉపాధ్యక్షులు రాయుడు, సభ్యులు బంధుమిత్రులు, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# బెల్లంపల్లి సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థి ప్రథమ్ పాండే ప్రతిభ



నిర్మల్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో) సెయింట్ మేరీ పాఠశాల బెల్లంపల్లి విద్యార్థి ప్రథం పాండే కీ ప్రతిష్టాత్మకమైన సిఓఈ లో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ జిన్ని కొరియన్ తెలిపారు.సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ)లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మీషన్స్ కోసం రెండు దశల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను సంస్థ శనివారం విడుదల చేసింది.ఈ ఫలితాల్లో సెయింట్ మెర్రీ బెల్లంపల్లి విద్యార్థి విజయ దుందుభీ మోగించారు.ఏకంగా జనరల్ కృటగిరిలో సీటు సాధించి తమ సత్తాను చాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రీమియర్(స్టేట్)సిఓఈ లైన షేక్ పేట సిఓఈలో అడ్మిషన్లకై విడుదలచేసిన ఫలితాల్లో సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.తీవ్రమైన పోటీని నెగ్గుకొని సీటు సాధించి తమ సత్తా చాటడం అభినందనీయమని ప్రిన్సిపల్ తోపాటు.పలువురు అభినందించారు.

# మాలమహానాడు, రాజ్యాంగ రక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న



ఖానాపూర్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో) జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ కరపత్రాలను నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న అధ్యక్షతన బుధవారం ఆవిష్కరించారున్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌబర్తత్వల మూల స్థంబాలుగా మన భారతగా రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందిస్తే నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసమ్ అవుతున్నాయనీ అన్నారు జీవించే హక్కు మాట్లాడే స్వేచ్ఛ హక్కు కోల్పోతున్నాయనీ ఈ పాసిస్ట్ పాలనలో ప్రజలను కులాలుగా మతాలుగు విడగొడుతున్నారనీ ఇలా రాజ్యాంగ విలువలను తొలగిస్తూ రాజ్యాంగానికి రక్షణ లేకుండా చేస్తున్నరని అన్నారు వారినుండి రాజ్యాంగాన్ని రక్షించు కోనేందుకు జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర చేయాలనీ నిర్ణయించింది దీనికి సంబందించిన కరపత్రాలను బుధవారం రోజున ఖానాపూర్ లో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాలమహానాడు నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న ఉపాధ్యక్షులు బేర తిరుమలేష్ నియోజకవర్గం అధ్యక్షులు మెస సతీష్, నాయకులు రాసమళ్ళ అశోక్ నేత శ్యాంసుందర్ మద్దెల రాజేష్ మైస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,10 మంది డైరెక్టర్లు




ఖానాపూర్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో)ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో పాటు 10మంది డైరెక్టర్లు, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం 6 గ్యారంటీలను ప్రవేశ పెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకు గ్యాస్, ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల భీమా, త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిధి అని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే, ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి అయిన అత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు, రాజ్యాంగ రక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న

ఖానాపూర్ ఏప్రిల్ 3(తరణం బ్యూరో) జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ కరపత్రాలను నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న అధ్యక్షతన బుధవారం ఆవిష్కరించారున్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌబర్తత్వల మూల స్థంబాలుగా మన భారతగా రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందిస్తే నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసమ్ అవుతున్నాయనీ అన్నారు జీవించే హక్కు మాట్లాడే స్వేచ్ఛ హక్కు కోల్పోతున్నాయనీ ఈ పాసిస్ట్ పాలనలో ప్రజలను కులాలుగా మతాలుగు విడగొడుతున్నారనీ ఇలా రాజ్యాంగ విలువలను తొలగిస్తూ రాజ్యాంగానికి రక్షణ లేకుండా చేస్తున్నరని అన్నారు వారినుండి రాజ్యాంగాన్ని రక్షించు కోనేందుకు జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర చేయాలనీ నిర్ణయించింది దీనికి సంబందించిన కరపత్రాలను బుధవారం రోజున ఖానాపూర్ లో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాలమహానాడు నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న ఉపాధ్యక్షులు బేర తిరుమలేష్ నియోజకవర్గం అధ్యక్షులు మెస సతీష్, నాయకులు రాసమళ్ళ అశోక్ నేత శ్యాంసుందర్ మద్దెల రాజేష్ మైస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# అగ్గిపెట్టను తలపిస్తున్న ప్రైమరీ పాఠశాల గదులు

## అనుమతులు అంతంత మాత్రమే
## పిడిఎస్, ఎస్ఎఫ్ఐ నాయకులు



రాజంపేట .ఏప్రిల్. 3 (తరణం ప్రతినిధి) రాజంపేటలో అగ్గి పెట్టెలాంటి గదులను తలపిస్తున్న ప్రైమరీ స్కూల్స్ వాతావరణ శాఖ అధికారులు ఈ నెల నుంచి ఉష్ణోగ్రతలో ఎక్కువగా ఉంటాయని పలుమార్లు హెచ్చరించిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రుల నుంచి డబ్బులు దండుకోవడమే దేహంగా ఉంచుకొని ఆ విద్యార్థిని విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా ఈ ఉష్ణోగ్రతకు తగినట్టు రూమ్ వాతావరణం మార్పిడికి చర్యలు చేపట్టకుండా యాజమాన్యాలు మాత్రం ఏసి గదులలో ఉంటున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాజంపేట పట్టణంలోని ఐటిఐ కాలేజీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పట్టణంలోనే ఏ ప్రైవేట్ పాఠశాలల కూడా ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా లేవని, అయినప్పటికీ విద్యార్థి తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వం చెప్పిన దాని కన్నా రెండింతలు రెట్టింపు ఫీజులు వసూలు చేసుకుంటూ విద్యార్థులకు విద్యా బోధన కేంద్రాలుగా ఉన్నటువంటి ఈ పాఠశాల అన్ని కూడా ఇప్పుడు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్నారు. విద్యార్థులు పాఠశాలలో చేరిన మొదటి రోజు నుండి విద్యా సంవత్సరం అయిపోయిన చివరి రోజు వరకు విద్యార్థిని విద్యార్థులు వాడుతున్నటువంటి పెన్సిల్ ఎరేజ్ నుంచి స్కూల్ బ్యాగులు పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ బెల్టు టై ఐడి కార్డ్స్ ఇవన్నీ పోగా షూ మార్ట్ గా కూడా తయారయ్యాయని వారన్నారు. పేరుకు చెప్పుకోదగ్గ ప్రవేట్ పాఠశాలలుగా కనిపిస్తున్న అందులో మాత్రం జరుగుతున్నవన్నీ వ్యాపార కేంద్రాలనే అన్నారు. ఇకపోతే రాజంపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్స్ అన్నీ కూడా అగ్గిపుల్లలను నింపిన అగ్గిపెట్టె వలె ఉన్నాయని ఈ ప్రైమరీ స్కూల్ లో చిన్నారులు ఆడుకోవడానికి కనీస స్థలం కూడా లేకున్నా వసతి గృహాల కోసం నిర్మించిన భవనాలను అద్దెకు తీసుకొని పాఠశాలలా ఎలా నడుపుతున్నారనీ ప్రశ్నించారు. అలాగే ప్రతి ప్రైమరీ స్కూల్ కి దాదాపుగా 10 సంవత్సరాలు నిండినప్పటికీ కూడా ఒక స్కూల్లో కూడా బిల్డింగ్ లేకుండా ఇనుప రేకులలోనే తరగతులను నిర్వహిస్తున్నారు అన్నారు.ఈ ఎండాకాలంలో చిత్రవహింసలు పడుతున్నప్పటికీ స్థానిక మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైమరీ స్కూల్ యాజమాన్యానికి పూర్తిగా పగ్గాలు వదిలేశారనీ, అందువల్ల విచ్చలవిడిగా వ్యాపారం మొదలైందనారు. అయ్యా ఇది ఏమిటి ఇలా జరుగుతుంది అని విద్యార్థి సంఘాలు ప్రశ్నించగా మేం రాజకీయ నాయకుల%శీ% అని అంటున్నారన్నారు. పాఠశాలలకు అనుమతి ఇస్తున్నది రాజకీయ నాయకుల లేదంటే అధికారులు అని సందేహం మెలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు బి. తేజ. కే.బాబు,ఏం సుమంత్ పాల్గొన్నారు.

# అవినీతి పాలనకు చరమగీతం పాడుకుందాం

## కడప అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డి



కడప ఏప్రిల్03. ( తరణంవిలేకరి)వైసీపీ అవినీతి పాలనకు చరమగీతం పాడుదామని కడప అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబు ష్యూరిటీ- భవిష్య త్తుకు గ్యారెంటీ కార్య క్రమంలో భాగంగా నగరంలోని 46వ డివిజన్ లోని విజయనగర్ కాలనీలో ప్రచారం కొనసాగించారు. నూవర్ సిక్స్ పథకాలలో భాగంగా ఆమె ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే సంక్షేమ కార్య క్రమాల గురించి ప్రజలకు వివరించారు. టిడిప్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు గురించి, టీడీపీ, జనసేన రూపొందించిన నూవర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి మూడు ఉ చిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.15 వేలు, ప్రతి విద్యార్థికి నెలకు 1500 అలాగే ప్రతి నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు చొప్పున ఇస్తారని తెలిపారు. అంతేకాకుండా యువగళం కింద 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. రైతుకు సంవత్సరానికి రూ.20వేలు, కౌలు రైతులకు కూడా అందిస్తారని చెప్పారు.

# పేదవాడి ఆకలివిలువ తెలుసు కోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యం...

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి.



అన్నమయ్య ఏప్రిల్ 3( తరణం బ్యూరో ) పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్య మని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి పట్టణంలోని గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు సమీపంలో రాయచోటి మోటార్స్ వర్కర్స్ అండ్ ఆటోమొబైల్ షాప్ ఓనర్స్ మరియు ఆటోనగర్ వైస్ ప్రెసిడెంట్ ఎలక్ట్రీషియన్ ఇర్షాద్, చాన్ ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయత సహృద్భాల పరస్పర ధోరణికి , విశాల ఆలోచన దృక్పధానికి నిదర్శం ఇఫ్తార్ అని అన్నారు. ఈ సంధర్బంగా శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, రౌనక్,కొలిమి చాన్ బాష, ఎస్ పి ఎస్ రిజ్వాన్, షబ్బీర్, గౌస్ ఖాన్, అన్నా సలీం, జాఫర్ అలీ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్, ఇన్నాముల్లా, అబుజర్, ఫైరోజ్, మోక్షిత్, కో ఆప్షన్ హాజరత్ ఖాదర్ వలీ,జావీద్, అమీర్,రఫీక్, ఇర్షాద్, నాగరాజ, రవి,రహంతుల్లా, షెరాని రసూల్ ఖాన్, షరీఫ్, మున్నా, జిలాన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వకుండా ప్రతిపక్షాల పైన నిందలు

## తెలుగుదేశం పార్టీనాయకులు



కమలాపురం, ఏప్రిల్ 3(తరణం విలేఖరి) కమలాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూఖజానాలో డబ్బులను వైస్సార్సీపీకి చెందిన కొంత మంది ముఖ్యమైన కాంట్రాక్టర్లకు 13,000 కోట్లు పంచేసి, పెన్షన్ దారులకు ఇవ్వడానికి డబ్బులు లేకపోవడముతో, ప్రతిపక్షాలు అయిన తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి కోర్టుకు వెళ్లి వాలంటీర్లను పెన్షన్ ఇవ్వకుండా అడ్డు పడ్డారని, అందువల్ల పెన్షన్ ఇవ్వలేకపోతున్నామని విషప్రచారం చెయ్యడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, ధర్మాన ప్రసాద్ రావు లాంటి వాళ్లు బహిరంగ సభలలో వాలంటీర్లు ఎవరో కాదు 90 శాతం మన పార్టీ కి చెందిన వాళ్లేనని చెప్పడం వల్లనే ఎలక్షన్ కమిషన్ వాళ్ళు వాలంటీర్లను పెన్షన్ ఇవ్వకుండా ఆర్డర్స్ ఇచ్చారని, పెన్షన్ దారులపైనా నిజంగా ప్రేమ వుంటే సచివాలయ సిబ్బంది చేత 1 వ తేదీన ఇప్పించి ఉండవచ్చు అని, ఇప్పటికి కూడా బ్యాంకు అకౌంటులలో ప్రభుత్వం డబ్బును డిపాజిట్ చెయ్యకుండా డ్రామాలు ఆడుతున్నారని దీనికి మించిన నీచ రాజకీయం ఇంకొకటి ఉండదని, ఇప్పటికి అయినా ప్రభుత్వం పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు ఇంటింటికి వెళ్లి చెల్లించాలని, ఒక్కవేల పెన్షన్ దారులకు సచివాలయం వద్ద పెన్షన్ ఇస్తూ ఎవరైనా మరణిస్తే దాని ప్రభుత్వ హత్యగానే చూడాల్సి ఉ ంటుంది అని కమలాపురం నియోజకవర్గ రైతు అధ్యక్షులు చాపాటి ప్రభాకర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పుత్తా యెల్లారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిన్నటి రోజున సీస్ గారికి కాల్ చేసి తొందరగా పెన్షన్ డబ్బులు ఇంటిఇంటికి వెళ్లి పంపిణీ చెయ్యాలని సూచించారు అని తెలిపారు. ఈ కార్యక్రమములో క్లస్టర్ ఇంచార్జిలు దివాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు వాసుదేవ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

04.04_Thur-Tharanam 1-8.qxd 4/3/2024 8:25 PM Page 7



# పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను కలిసిన యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట.ఏప్రిల్ .3 (తరణం ప్రతినిధి) పిఠాపురం లో అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మంగళవారం కలవడం జరిగిందనీ రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజంపేట ఎమ్మెల్యే సీట్ జనసేనకు ఇవ్వలేదని బాధపడ్డ నాకు అంత కంటే బలమైన ప్రాతినిధ్యం రాబోవు ప్రభుత్వంలో ఉంటుందని బరోసా అధినేత పవన్ కళ్యాణ్ ఇవ్వడం నాకు ఇంత ప్రాతినిధ్యం ఇచ్చిన ఇచ్చిన పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈరోజు పవన్ కళ్యాణ్ నాకు నింపిన ధైర్యం, నన్ను ఉన్నత స్థాయి లో చూడాలని స్వయంగా అధినేత తెలిపినందుకు ఋణపడి ఉంటానన్నారు.మీకు చెప్పిన విధంగానే నా చివరి శ్వాస వరకు మీతోనే నా ప్రయాణం ఉంటుందని పవన్ కళ్యాణ్ కి చెప్పడం జరిగిందన్నారు.

# రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓటర్లకు అవగాహన

### - ఎస్ .ఐ . నారాయణ



కడప ఏప్రిల్ 03 (తరణం క్రైమ్ రిపోర్ట్)కడప జిల్లాలో ఓటర్లకు అవగాహన కల్పించాలని ఎస్పి ఆదేశాల మేరకు రిమ్స్ సి ఐ ఆదేశానుసారం రిమ్స్ పరిధిలోని ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్సై నారాయణ అన్నారు. బుధవారం తిలక్ నగర్ లోని ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని ఎలాంటి భయభ్రాంతులకు లోన్ కావలసిన అవసరము లేదని నిర్భయంగా ఓటు వేయాలని అన్నారు .తొలిసారిగా ఓటు వేస్తున్న ఓటర్లు వారి యొక్క బూతు ముందుగానే తెలుసుకొని క్రమ పద్ధతి పాటిస్తూ తన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు సునీల్, ప్రసాద్ సుధీర్, కిరణ్ లు పాల్గొన్నారు.

# జమీయతే ఉలమాయే హింద్ సభ్యులను కలిసిన షర్మిలరెడ్డి



కడప, చిన్న చౌక్, ఎప్రిల్-03-(తరణం విలేఖరి)-కడపనగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న జమీయతే ఉలమాయే హింద్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మిత్రులైన జమియాతే ఉలమాయే హింద్ జిల్లాఅధ్యక్షుడు హమీద్ హుస్సేన్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జమీయతే ఉలమాయే హింద్ జిల్లాఅధ్యక్షుడు హమీద్ హుస్సేన్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకిరావడం హర్షణీయమన్నారు. మహాత్మాగాంధీ కాలంనుండి జమీయతే ఉలమాయే హింద్ కు ప్రత్యేక అనుబంధం

ఉందన్నారు. ఈ సంధర్భంగా షర్మిలరెడ్డి మాట్లాడుతూ జమీయతే ఉలమాయే హింద్ సంస్థ సభ్యులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియాసెల్ చైర్మన్ తులసి రెడ్డి, నజీర్ అహ్మద్, జమియత్ జిల్లాసంస్థ సభ్యులు, పలువురు ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మంచాన ఉన్న వారిని పరామర్శించిన టీడీపీ మండల నాయకుడు యల్లటూరు సాంబశివా రెడ్డి



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 03( తరణం విలేఖరి) : సోమిరెడ్డి పల్లె ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మంచాన ఉన్న చిట్వేలి పుల్లమ్మ, కలివేల మరియన్న ను టీడీపీ మండల నాయకుడు యల్లటూరు సాంబశివా రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ఎల్లప్పుడూ ముందుంటే సాంబశివా రెడ్డికి అనారోగ్యం తో బాధ పడుతున్న వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్



రాయచోటి ఏప్రిల్03 తరణం ప్రతినిధి అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య () రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు జి ఆర్ ఎస్ వై ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డి ఎం ఓబులేసు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల యాజమాన్యం అత్యుత్సాహాన్ని ప్రదర్శించి పిఆర్ఓలను పెట్టి విద్యార్థి తల్లిదండ్రుల మభ్యపెట్టి అక్రమంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి అడ్మిషన్లు చేస్తున్నారని వారు తెలిపారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ శ్రీ చైతన్య విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు మండుటెండల్లో శ్రీ చైతన్య యాజమాన్యం ధన దాహానికి స్వరూప రాణి గారు వడదెబ్బకు గురై మరణించారని గుర్తు చేశారు అక్షరాలపై లక్షల వ్యాపారం చేయడానికి అక్రమ అడ్మిషన్లకు తెరలేపి ఇటు విద్యార్థి తల్లిదండ్రులను అటు ప్రైవేటు కార్పొరేట్ ఉపాధ్యాయుల శవాల పైన వ్యాపారానికి కారణమవుతున్న విద్యాశాఖ అధికారులు మామూలు వసూళ్ల మత్తులో పడి పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు తక్షణమే ప్రైవేటు కార్పొరేట్ అక్రమ అడ్మిషన్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాఫర్, రాష్ట్ర నాయకులు యూసఫ్, రవి, పవన్, తరుణ్, హరి, మారుతి, పృద్వి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి తాపానికి "వాటర్ బెల్" రక్ష

### - రోజుకు మూడు సార్లు స్కూళ్లలో వాటర్ బెల్, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.



రాయచోటి ఏప్రిల్03 తరణం ప్రతినిధి ప్రస్తుతం పలుచోట్ల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయి వడగాల్పులు వీస్తున్న నేపథ్యంలో విద్యార్థులు వేసవి తాపానికి గురికాకుండా ఉ ఒడానికి "వాటర్ బెల్ " రక్షణగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. పాఠశాల విద్యాశాఖ గౌరవ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ గారి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "వాటర్ బెల్ " కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు వారు ఎండ వేడిమితో డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉండేందుకు" వాటర్ బెల్ " కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు పాఠశాలలో రోజుకు మూడు సార్లు క్రమం తప్పకుండా నీరు త్రాగేలా (ఉదయం 8:45, 10:05, 11:50 గంటలకు)" వాటర్ బెల్" ను మోగించడం జరుగుతుందన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో 2-3 డిగ్రీల ఉ ష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అందించిన సమాచారం మేరకు సూర్యతాపం నుంచి విద్యార్థులు ఉపశమనం పొందేందుకు, వారు ఆరోగ్యంగా ఉండేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులు ఉక్కపోతకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీరును అందుబాటులో ఉంచి వారితో తాగించాలని సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇంతకు మునుపే వారు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా వేసవి ప్రారంభం నుండి పాఠశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం, జగనన్న గోరుముద్ద నందు దాతల ద్వారా మజ్జిగ ప్యాకెట్లను విద్యార్థులకు అందజేయడం జరుగుతూ ఉందన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి ప్రజా ధరణకు మేమంతా సిద్ధం సభ కు తరలి వచ్చిన ప్రజలే నిదర్శనం.

### బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. వైకాపా నాయకులు.



మదనపల్లి ఏప్రిల్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వున్న ప్రజా ధరణకు మేమంతా సిద్ధం బహిరంగ సభ కు తరలి వచ్చిన జన సునామి నే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, ఏపి ఎండిసి షమిమ్ అస్లాం, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మునిసిపల్ ఛైర్పర్సన్ మానుజా రెడ్డి, వైస్ చైర్మన్లు నూర్ అజాం, జింకా చలపతి లు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేశాయి తిప్పారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో జన ప్రభంజనాన్ని చూసి ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయని స్పష్టం చేశారు. మండుటెండల్లో అభిమాన నాయకుని కోసం నిరీక్షించి వారి మాటలను ఆలకించి వైసిపి విజయానికి ప్రజామోదం తెలిపారన్నారు. ఈ పరిస్థితులను చూస్తుంటే 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం పునరావృతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రతో పాటు బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్య వాదాలు చెప్పారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం యావత్తు మదనపల్లె వైపు దృష్టి సారించే విధంగా జన సునామీకి మదనపల్లె మేమంతా సిద్ధం సభ అద్దం పట్టిందన్నారు. ప్రతి ఎన్నికల సమయంలోనూ హామీలు ఇచ్చి విస్మరిస్తున్న పసుపు పతి ప్రతిపక్ష నేత చంద్రబాబు వైఖరిని ఎండగట్టిన విధానం ప్రజలను ఆకట్టు కునిందని పేర్కొన్నారు. ఈ సభ జయప్రదం చేయడానికి కృషిచేసిన వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రజల దృష్టి జగనన్న వైపే ఉందని చెప్పడానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన అశేష జనవాహినినే నిదర్శనం అన్నారు. ప్రతిపక్ష పార్టీల వైఖరి ఎండగడుతూ తొలి ఏటుకు తోలు తెగలేదు, మలి ఏటుకు మాను తెగుతుందా అని ఛలోక్తులు విసిరారు. ఎపియండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం మాట్లాడుతూ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, నూర్ అజాం, నాయకులు ముబషిర్, కౌన్సిలర్లు పాల్ చంద్ర శేఖర్, రామ కృష్ణ రెడ్డి, ఈశ్వర్ నాయక్, పసుపు రవి, ఖాజా, కరీముల్లా, రఫీ తో పాటు పలువురు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం.

### నిమ్మనపల్లి మండలం లో ఎన్నికల ప్రచారం. ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా.



మదనపల్లె ఏప్రిల్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో టిడిపిని ఆదరించి, అభివృద్ధి బాటలు వేయాలని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం నిమ్మనపల్లె మండలం, రాచవేటివారి పల్లి పంచాయతీ గొల్లపల్లి, గారబురుజు, గుండుపల్లి, మాచిరెడ్డిగారిపల్లి నందు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజాగళం యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడ్డారన్నారు. జగన్ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయకత్వం ఏపీకి ఎంతో అవసరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని, తద్వారా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో టిడిపి క్రమక్రమంగా బలం పుంజుకుంటోందన్నారు. షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా గారబురుజుకు చెందిన గాజు భాస్కర్, రవి, శ్రీరాములు, రెడ్డి నారాయణ, కోతోల్లా భాస్కర్, రాజన్న, వెంకటరమణ చెందిన వైఎస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# జిల్లాలో చురుగ్గా స్వీప్ కార్యక్రమాలు

**-ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా..**

**చునావ్ పాఠశాల నిర్వహణ**

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆధ్వర్యంలో.. విస్తృత అవగాహన**

**-ఓటు హక్కు సద్వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం**






కడప, ఏప్రిల్ 3 (తరణం బ్యూరో) : జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా.. ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించడంలో.. ఎస్.వి.ఈ.ఈ. పి కార్యక్రమాలు జిల్లాలో చురుగ్గా కొనసాగుతున్నాయి.గత ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎక్కడైతే రాష్ట్ర పోలింగ్ శాతం కన్నా ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అయిందో ఆ పోలింగ్ కేంద్రాలలో వంద శాతం ఓటింగ్ జరిగేలా.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి.. ప్రత్యేక నోడల్ అధికారిని ఏర్పాటు చేసి ఓటర్లకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో స్వీప్ నోడల్ అధికారి ఏ. నాగేశ్వరరావు పర్యవేక్షణలో.. తక్కువ ఓటింగ్ శాతాన్ని అధిగమించేందుకు ఈ క్రింది కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి.. ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాలను ఆయా నియోజకవర్గాల్లో చురుగ్గా అమలు చేస్తున్నారు.చునావ్ పాఠశాల అంటే ఏమిటి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల ప్రకారం చునావ్ పాఠశాల (కమ్యూనిటీలు యువత కోసం, పాఠశాల/కాలేజీకి దూరంగా ఉండే ఈఎల్సీ) అన్ని పంచాయతీ/బూత్ స్థాయిలలో, పాఠశాలలో యువతను కవర్ చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియపై కమ్యూనిటీలకు అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేయబడింది. చునావ్ పాఠశాల అనేది.. బి ఎల్ వో ల తో స్థానిక ఉపాధ్యాయుడు లేదా వయోజన విద్య ప్రేరక్ మద్దతుతో నోడల్ ఆఫీసర్గా పని చేస్తుంది. మరియు ప్రతి రోజు సాయంత్రం సమయంలో గ్రామం మధ్యలో లేదా ప్రజలు స్వయంచాలకంగా గుమిగూడే ప్రదేశాలలో చిన్న సమావేశాలను నిర్వహిస్తుంది. ఎన్నికలు మరియు మహిళలు, యువత, వికలాంగులు పీహెచ్సీ మరియు అట్టడుగు ఓటర్ల ఓటింగ్ సరళిని మెరుగుపరచడంపై దృష్టి సారించి సమాచారం మరియు నైతిక ఓటింగ్పై అవగాహన కల్పించడం జరుగుతోంది. ఈ చునావ్ పాఠశాలలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తికరమైన కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా ఓటు హక్కుపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడం, కొత్త ఓటర్ల యొక్క రిజిస్ట్రేషన్ మరియు ఓటింగ్ యొక్క ఎన్నికల ప్రక్రియను మాక్ పోలింగ్ తో వారికి పరిచయం చేయడం జరుగుతోంది.చునావ్ పాఠశాల సభ్యులుగా క్రింద పేర్కొన్న కేటగిరీల వారు ఉంటారు14-17 సంవత్సరాల వయస్సు గల టీనేజర్ల సమూహం.18-19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు.యువ మరియు మధ్య వయస్సులైన మహిళలు.వయో వృద్ధులు.వైకల్యాలున్నా వ్యక్తులు.వీరంతా ఆ ప్రాంతంలో నివసించే ప్రతి వర్గానికి చెందిన ప్రజలై ఉండాలి.వీరి ద్వారా ఎన్నికల అక్షరాస్యత నేపథ్యం ఆధారంగా వీధి నాటకాలు, ఆటలు, క్విజ్లు, పోటీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు.ఎలక్టోరల్ లిటరసీ క్లబ్లు ఈ ఎల్ సిఅన్ని ఉన్నత పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో భావి ఓటర్లుగా ఉన్న 14-17 సంవత్సరాల విద్యార్థులతో ఈ ఎలక్టోరల్ లిటరసీ క్లబ్లు (ఎలక్షన్ లు) ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇంకా, 18 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల కోసం, యువ ఓటర్లని అన్ని డిగ్రీ / ప్రొఫెషనల్ కాలేజీలలో వేర్వేరుగా.. ప్రత్యేక క్యాంపస్ అంబాసిడర్లు సి ఏ లు గా ఎంపిక చేయడం జరుగుతుంది.చురుకైన, మంచి పరిజ్ఞానం, మంచి ప్రసంగ నైపుణ్యాలు ఉన్న అబ్బాయిలు / అమ్మాయిల నుండి ఒక్కొక్కరిని ఎన్నుకుని వారి ద్వారా.. అనుభవజ్ఞులైన అధ్యాపకుల మద్దతుతో ఈ ఎల్ సి ప్రదర్శనను, ఎన్నికల ప్రక్రియను, ఓటరు నమోదు, ఓటు విలువ వంటి అంశాలతో పాటు ప్రజాస్వామ్యంపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. గత సంవత్సరంలో తక్కువ ఓటింగు నమోదు అయిన పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సమాచారం, నైతిక ఓటింగ్ వంటి అంశాలతో పాటు.. ఈవీఎం మరియు వివి ప్యాడ్ ల ప్రదర్శన చేస్తూ.. క్యాంపస్ అంబాసిడర్లు సమీపంలోని ప్రాంతాలలో ప్రచారం చేయడం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తారు.బూత్ లెవల్ అవేర్నెస్ గ్రూపులు బి ఏ జిరాష్ట్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు బూత్ స్థాయిలో ఎస్ ఈ ఈ పి కార్యకలాపాల అమలుకు బూత్ లెవల్ అవేర్నెస్ గ్రూపులు బి ఏ జి కేంద్ర బిందువులుగా పని చేస్తున్నాయి.దీని ప్రకారం, స్థానిక ఉపాధ్యాయులు, యానిమేటర్, అంగన్వాడీ టీచర్ ఏ ఎన్ ఎం/ఆశా మరియు సి ఎస్ మరియు సంక్షేమ కార్యదర్శి/విలేజ్ పోలీస్ల మద్దతుతో.. బి ఎల్ ఓ కన్వీనర్గా అన్ని బూత్/పోలింగ్ స్టేషన్ ఏరియాల్లో వెంటన బి ఏ జి ఏర్పాటు చేయాలనే ఆదేశాలతో.. రిటర్నింగ్ అధికారులందరూ సంబంధి హెచ్ ఓ డి సమన్వయంతో బి ఏ జి లను ఏర్పాటు చేయడం జరిగింది ఎస్ వి ఈ ఈ పి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో మండల స్థాయి మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతోంది. సంబంధిత మండల స్థాయి శాఖాధికారులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కన్వీనర్గా వ్యవహరిస్తారుబి ఏ జి కార్యకలాపాల నిర్వహణా వివరాలు..:ఎన్నికల ప్రక్రియ గురించి సమాచారాన్ని ప్రచారం చేయడం మరియు ఎన్నికల సమయంలో ఎన్నికల యంత్రాంగానికి మద్దతు ఇవ్వడం, సమాచారం మరియు నైతిక ఓటింగ్పై రోల్ డివిజన్ మరియు బూత్ స్థాయి ప్రచారం. బూత్ లెవెల్లో నమోదు మరియు ఓటింగ్పై తగిన మెటీరియల్ని ఉంచడం. వారు ఎన్నికల అక్షరాస్యత నేపథ్యం ఆధారంగా వీధి నాటకాలు, ఆటలు, క్విజ్లు, పోటీలు నిర్వహించాలి. బ్యాగులు మహిళలు, వికలాంగులు, యువత ఓటర్లు మరియు అణగారిన వర్గాల ఓటర్లకు అవగాహన కల్పించాలి, తద్వారా పోలింగ్కు వారం రోజుల ముందు వాక్ నిర్వహించడం ద్వారా ఖచ్చితంగా ఓటు వేయాలి, ఇందులో ఓటరు గైడ్ మరియు ఓటరు సమాచార స్లిప్ల అవగాహన %డ% పంపిణీ. వారు ఎన్నికల అవగాహనను వ్యాప్తి చేయడానికి కమ్యూనిటీ రేడియో మరియు సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలి. ఇంకా ఈ సీఐ (సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ ఆప్, సాక్ష్యం యాప్ మరియు నో యువర్ క్యాండిడేట్ యాప్ని డౌన్లోడ్ చేసుకోవడానికి ఓటర్లందరికీ అవగాహన కల్పించాలి. వారు క్యాంపస్ అంబాసిడర్లు, సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ ఉద్యోగులు, ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి క్యాడెట్లు, సివిల్ సొసైటీ సంస్థలతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ కార్యకలాపాలతో కూడా అనుబంధం కలిగి ఉంటారు బి ఏ జి పోలింగ్ స్టేషన్లకు ముందు షెడ్లను ఏర్పాటు చేయడానికి స్థానిక స్పాన్సర్లతో సమన్వయం చేసుకోవాలి మరియు గర్భిణీ స్త్రీలు / చిన్న తల్లులు శిశువులకు ఆహారం అందించడానికి కూర్చోవడానికి సదుపాయం కల్పించాలి.ప్రచార కార్యక్రమాలు.ఇంటింటి ప్రచారాలు చేయడం.టామ్ టామ్ వేయించడ ఈవీఎం మరియు వివి ప్యాడ్ పై డెమోలు.కరపత్రాలు పంపిణీ ద్వారా అవగాహన పెంచడం .కాలేజీలో మరియు పాఠశాలల్లో వర్క్ షాపులు నిర్వహించడం.ఎస్ఎంఎస్, వాట్సాప్ సందేశాల ద్వారా అవగాహన కల్పించడం. గ్రామసభలు నిర్వహించడం .ర్యాలీలు నిర్వహించడం.కళాజాతాల ద్వారా అవగాహన కల్పించడం.పముఖ ప్రదేశాల్లో బ్యానర్లు మరియు హోర్డింగ్లను ప్రదర్శించడం. స్థానిక మీడియాలో ప్రకటనలు ఇవ్వడం. మానవ గొలుసుల ద్వార అవగాహన కల్పించడం.సినిమా హాల్లో ప్రకటన ఇవ్వడం. ట్రాన్స్ జెండర్లకు సమావేశాలకు నిర్వహించడం . వికలాంగులకు సమావేశాలు నిర్వహించడం. ఎన్జీవో ల సహాయంతో వృద్ధులకు మరియు మహిళలకు సమావేశాలు నిర్వహించడం.18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు వినియోగించుకునేలా వారికి కాలేజీలలో వర్క్ షాపులు నిర్వహించడం. ఓటు నమోదులో యువత ఉదాశ ఎదుర్కొనేలా వారికి మొబైల్స్ ద్వారా అవగాహన కల్పించడం.

# ఇంటర్మీడియట్ మూల్యాంకనము ముగింపు

**ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య**




కడప ఏప్రిల్ 3 (తరణం విలేకరి) వైయస్సార్ జిల్లాకడప, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నందు నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం 03.04.2024 ( బుధవారం) ముగిసింది. కడప జిల్లా కేటాయించిన బడిన 1,84,907 జవాబు పత్రాల మూల్యాంకనం జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్, జూనియర్ లెక్చరర్ల మరియు నాన్ టీచింగ్ సిబ్బంది సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, విజయవంతంగా ముగిసిందని, మూల్యాంకన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఆర్.ఐ. ఓ, ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు,

# ఎన్నికలపై చమర్తికి లోకేష్ దిశా నిర్దేశం



రాజంపేట.ఏప్రిల్. 3 (తరణం ప్రతినిధి)త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల పట్ల రాజంపేట పార్లమెంటు పరిధిలో ఎన్నికలపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు దిశా నిర్దేశం చేసినట్లు జగన్ మోహన్ రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోకేష్ బాబు పిలుపుమేరకు బుధవారం జగన్ మోహన్ రాజు ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసం నందు లోకేష్ బాబుని కలిశారు. రాజంపేట పార్లమెంటు మరియు అసెంబ్లీ స్థానాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు, రాజంపేట అసెంబ్లీ స్థానంతో పాటు పార్లమెంటు పరిధిలోని అన్ని స్థానాలలోను గెలుపు కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించినట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

# నిత్యావసర సరుకులు,నగదు వితరణ



కడప ఏప్రిల్ 3 (తరణం విలేకరి )నగరంలోని స్థానిక ఏఎస్ఆర్ నగర్ లో ఉన్నటువంటి క్రాంతి అనే ట్రాక్టర్ డ్రైవర్ గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయాడు.దీంతో అతడి కుటుంబం రోడ్డు పాలు అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న స్త్రీ శక్తి సేవాసమితి బృందం వారు ఆ కుటుంబానికి అండగా నిలిచారు.బుధవారం స్త్రీ శక్తి సేవా సమితి అధ్యక్షురాలు బెడుదూరు బాల సరస్వతి ఆ కుటుంబానికి 3 నెలలకు సరిపడా మూడు బస్తాల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. వీటి విలువ రూ.10 వేలు కాగా కుటుంబ అవసరాల కోసం రూ. 5000 నగదును అందజేశారు.ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ క్రాంతి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతీ దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్త్రీ శక్తి సేవా సమితి బృందానికి క్రాంతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# కార్యకర్తలు అభిమానుల ఉత్సాహం మధ్య మండిపల్లి, సుగవాసి ప్రచారం

**అడుగడుగునా పూలదండలు మంగళహారతులుతో ఘన స్వాగతం పలికిన మహిళలు**

**వేలాది మంది జననీరాజనాలతో ముందుకు కదిలిన మండిపల్లి,సుగువాసి**

**రాయచోటి పట్టణం మాసాపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**



అన్నమయ్య ఏప్రిల్ 3 (తరణం బ్యూరో)ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం ఉదయం రాయచోటి పట్టణం మాసాపేటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఇరువురు కలిసి మాసాపేటలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వారిద్దరికీ ప్రజలు మంగళహారతులు, పూల దండలు,బాణ సంచాలతో ఘనస్వాగతం పలికారు.వేలాది మంది జనం మధ్య గడపగడపకు తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని, రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముందుకు సాగారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి,ఆస్తులు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ రాయచోటి అభివృద్ధిలో చూపలేదన్నారు ఇసుక మాఫియా,లిక్కర్ మాఫియాలో దాచుకొని దోచుకున్నారన్నారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాయిచోటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి కార్యకర్తలు, మండిపల్లి సుగవాసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.